www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 302 ISSUE : 302 | ఆదివారం, 29 మార్చి, 2026 SUNDAY, MARCH 29, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00

## యుద్ధలోకి హౌతీలు!

- ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలపై క్షిపణులు ప్రయోగం
- అవసరమైతే తాము రంగంలోకి వస్తామని, అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు ప్రకటన

2 లో..



## వైభవంగా రాములోరికి పట్టాభిషేకం

- వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్
- స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేత
- భద్రాద్రిలో ముగిసిన ప్రధాన వేడుకలు

భద్రాచలం, (వార్త వేదిక సూర్య)-మార్చి 28:

కళ్యాణ రాముడు రారాజుగా మారారు.. రాజాధిరాజుగా కీర్తిప్రతిష్టలు అందుకున్నారు.. ఈ అపురూప దృశ్యాలు భక్తులను మంత్రముగ్ధులను గావించాయి.. తక్కువేమీ మనకు రాముడొక్కడుండు చాలు అంటూ ఆలపించిన సంకీర్తనలు అల రించాయి.. శ్రీరామ జయరామా జయ జయ ద్వానాలు మిన్నంటాయి.. వేద పరిమళాలతో మిథిలా ప్రాంగణం మురిసి మెరిసింది.. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల శ్రీరామచంద్ర మూర్తికి పట్టు వస్త్రాలు సమర్పించి సాంప్రదాయాన్ని గౌరవించారు.. కళ్యాణ రాముడు, పట్టాభిరాముడుని వీక్షించిన అశేష భక్తజనులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు.. భద్రాచలం దివ్య క్షేత్రంలో శనివారం జరిగిన శ్రీరామ పట్టాభిషేకం వేడుక రామ భక్తులను కనువిందు చేసింది.. ప్రధాన ఉత్సవాలు శ్రీ సీతారాముల మిగతా 2లో..



## ఇసుక, మైనింగ్‌పై సీబీసీఐడి విచారణ

### ఇసుక మాఫియాలో హరీశ్‌రావు తమ్ముడు మహేశ్‌రావు

### ఏపీ మాజీ ఎమ్మెల్యేను బెదిరించి మైనింగ్ లీజు రాయించుకున్నారు

- నేరెళ్ల ఇసుక మాఫియాలో సంతోష్ రావు తండ్రి రవీందర్ రావు
- గంగుల కమలాకర్‌కు చెందిన శ్వేత గ్రానైట్స్‌లోనూ అక్రమ మైనింగ్
- వద్దిరాజు రవిచంద్రను బెదిరించి గాయత్రీ గ్రానైట్స్ రాయించుకున్నారు
- ఇప్పటిదాకా జరిగిన ఇసుక, మైనింగ్ లీజులపై సీబీసీఐడీ విచారణ
- జరిమానాలు వేసి.. తర్వాత తగ్గించి పార్టీలోకి చేర్చుకున్న ఉదంతాలపైనా..
- ఇవన్నీ వచ్చే సమావేశాల్లో బయటపెడ్తాం
- పదేళ్లపాటు మైనింగ్ లీజులతో వేల కోట్లు కొల్లగొట్టిన హరీశ్, కేటీఆర్
- రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీపై కూడా సీబీసీఐడీ విచారణ జరుపుతాం
- రాఘవకు, పొంగులేటికి సంబంధం లేదు.. ఉంటే నోటీసులిస్తామా!?
- సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 28:

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకూ ఇచ్చిన మైనింగ్ లీజులు, ఇసుక తవ్వకాల్లో జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయిలో సీబీసీఐడి విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. విచారణలో నిజాలను నిగ్గు తేల్చి.. వచ్చే శాసనసభ సమావేశాల్లో బయట పెడతామన్నారు. శాసనసభలో శనివారం ఆయన మాట్లాడారు. ''మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తమ్ముడు మహేశ్ రావు ఇసుక మాఫియా నడిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఓ మాజీ ఎమ్మెల్యేకు శిరీషా జీయో గ్రానెట్స్ కంపెనీ ఉండేది. అప్పట్లో మైనింగ్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఆ మాజీ ఎమ్మెల్యేను బెదిరించారు. మిగతా 2లో..

### మూసీ ప్రక్షాళనపై తగ్గేలే..

- రాజకీయంగా, న్యాయపరంగా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుతగిలినా ఊరుకునేది
- శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయానికి శంకుస్థాపనలో సిఎం రేవంత్

### పేరంట్స్‌ను చూసుకోకపోతే వేతనాల్లో కోత..

## కంచే చేను మేస్తే..

- రాష్ట్రంలో మంత్రులే అక్రమాలకు పాల్పడుతున్నారు
- పొంగులేటి రాజీనామా చేయాలి
- కొత్వాల్‌గూడ వద్ద మంత్రికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్
- ఆ కంపెనీ పొంగులేటిది కాదంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడిన సీఎం
- అసెంబ్లీలో హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 28:



రాష్ట్రంలో కంచే చేను మేస్తే.. అన్నట్లుగా మంత్రులే అక్రమాలకు పాల్పడుతున్నారని ఉపనేత హరీశ్‌రావు అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ.. ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలో శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలోని జీవో 111 ప్రాంతంలో ఎలాంటి మైనింగ్, పర్యావరణ అనుమతుల్లేకుండా అక్రమ మైనింగ్ చేస్తోందని ఆరోపించారు. మినరల్ డీలర్ లైసెన్స్, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, కనీసం రిజిస్ట్రేషన్ కూడా లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని తెలిపారు. సీనరేజ్ చెల్లించకుండా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని, విద్యుత్ కనెక్షన్ కూడా తీసుకోలేదని, డీజిల్ జనరేటర్లతోనే భారీ ఎత్తున మైనింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకు నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం శాసనసభలో మైనింగ్ పద్దులపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రి పొంగులేటిపె తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో సభలో గందరగోళం చెలరేగింది. విపక్ష బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టిన 'హౌస్ కమిటీ' డిమాండ్, అధికార పక్షం ఇచ్చిన గట్టి కౌంటర్లతో సభ స్తంభించింది. మూసీని ప్రక్షాళన చేస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల ఇళ్లను తొలగిస్తున్నారని, కానీ.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌తో మూసీ నది, గండిపేట, హిమాయత్‌సాగర్ కలుషితం అవుతున్నాయని మైనింగ్ అధికారులు చెప్పినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మరోవైపు పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తమ్ముడికి చెందిన స్టోన్‌క్రషర్ యూనిట్‌లో చిన్న తప్పు జరిగిందంటూ రాత్రికి రాత్రే అరెస్టు చేసి నెలరోజులు జైల్లో పెట్టారని గుర్తుచేశారు.

### మెట్రో స్వాధీన తీర్మానానికి


## అసెంబ్లీ ఆమోదం

- ఏకపక్షంగా తీర్మానాలు ఆమోదించడం సరికాదు: హరీష్‌రావు

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

2 లో..

## మేం చెప్పినట్టు వింటేనే ప్రశాంతత, అభివృద్ధి



- గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ వార్నింగ్
- అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతున్న ఇరాన్
- తమ పొరుగు దేశాలకు హెచ్చరికలు జారీ

టెహ్రాన్: అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త సైనిక దాడుల నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై ఇరాన్ విరుచుకుపడుతున్నది. ఈ క్రమంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ తమ పొరుగు దేశాలకు హెచ్చరికలు చేశారు. గల్ఫ్ దేశాల్లో దాడులు ఆగాలన్నా..శాంతి, అభివృద్ధి నెలకొనాలన్నా తాము చెప్పినట్టు వినాలన్నారు. ఆయా దేశాల గగనతలాలను వినియోగించుకొని శత్రువులు తమపై దాడి చేస్తున్నారని అన్నారు. గగనతలాలను వినియోగించుకోవడానికి అమెరికా, ఇజ్రాయెల్‌లకు అనుమతి ఇవ్వొద్దని గల్ఫ్ దేశాలకు సూచించారు. శత్రు స్థావరాలు భూస్థాపితం అయ్యే వరకు మిగతా 2లో..

## పైపైకి చికెన్ ధరలు..



- కిలోకు రూ.350-380..
- నెల రోజుల్లో కేజీ రూ. 100 పెరిగింది
- పడిపోతున్న గుడ్డు ధర
- ఏప్రిల్ ఒకటి నుంచి చికెన్ షాపులు బంద్

రామన్నపేట, మార్చి 28 (వార్తా వేదిక సూర్య )

సాధారణంగా సెలవు రోజుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో భోజనంలో మాంసాహారం తినడం చాలామందికి అలవాటు ఉంటుంది మాంసాహా రంలో సామాన్యుడికి అందుబాటులో ఉండేది చికెన్. అలాంటిది కొన్ని రోజులుగా చికెన్ ధరలు కొడెక్కి కూర్చున్నాయి. దీని ధర పెరుగుతుండటంతో కొనేందుకు ఆలోచించాల్సి వస్తోంది. కిలో కొనే వారు అర కిలోతో సరిపెట్టుకొంటున్నారు.

### కిలోకు రూ.350-380..

బ్రాయిలర్ చికెన్ కిలో ధర రూ.350 నుంచి రూ.380 వరకు విక్రయిస్తున్నారు. ఇప్పుడే ఈ ధర ఇలా ఉంటే ఎండలు మండిపోతే మరింత పెరిగే అవకాశముంది. ఉమ్మడి జిల్లా వినియోగంతోపాటు ఇతర రాష్ట్రాలు, ఇతరాజిల్లాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి.

### పెరుగుదలకు కారణాలు..

తల్లి కోళ్లు చనిపోవడం, వేసవిలో ఎదుగుదల తగ్గడం, దాణా, కోడి పిల్లల ధరలు పెరగడం కారణాలుగా పేర్కొంటున్నారు. ముఖ్యంగా గతంలో బ్రాయిలర్ కోళ్లు పెంచే రైతులు నష్టపోవడంతో ఎక్కువ మంది ఈ పరిశ్రమపై ఆసక్తి చూపడంలేదని విమర్శలు వస్తున్నాయి.

### నెల రోజుల్లో కేజీ రూ. 100 పెరిగింది.

ఇంతకు ముందు రూ.220 నుంచి రూ. 240 వరకు పలికేది. పండగలు, శుభకార్యాల సీజన్లో ధరలు పెరగడం అందరిపై ప్రభావం పడనుంది. గత రెండేళ్లలో ప్రస్తుతమున్న ధర ఎప్పుడూ లేదని మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 302 వార్త వేదిక సూర్య || ఆదివారం, 29 మార్చి, 2026 ||

# ఇసుక, మైనింగ్‌పై సీబీసీఐడి విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఆ కంపెనీ మైనింగ్‌ను బలవంతంగా లీజుకు రాయించుకున్నారు. అక్రమ మైనింగ్ చేశారు. దానిపై విచారణ చేయిస్తాను'' అని సభలో ప్రకటించారు. తన తమ్ముడైన మహేశ్ రావు పేరుమీద అక్రమంగా మైనింగ్ చేసుకున్నారని, దానిపై కూడా విచారణ జరిపిస్తామన్నారు. ''సిరిసిల్ల నియోజకవర్గంలోని నేరెళ్ల ఇసుక బాధితులైన దళితులను లారీ ఎక్కించి, తొక్కించి, చంపించి, ఇసుక అక్రమ రవాణా చేసిన జోగినిపల్లి సంతోష్ రావు తండ్రి రవీందర్‌రావుకు సంబంధించిన ఇసుక మాఫియాపై విచారణ జరిపించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు చెందిన శ్వేత గ్రానైట్స్‌లో అక్రమ మైనింగ్ జరిగింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తోపాటు ఈడీ ఎంక్వైరీ జరిగింది. శ్వేత గ్రానైట్స్‌పై లకూడా విచారణకు ఆదేశిస్తున్నాం. వద్దిరాజు రవిచంద్రకు చెందిన గాయత్రీ గ్రానైట్ కంపెనీకి నోటీసులిచ్చి.. జరిమానా విధించి.. లొంగదీసుకుని, ఆయన గ్రానైట్‌ను బలవంతంగా రాయించుకున్నారు. దానిపై కూడా విచారణ జరిపిస్తాం'' అని సీఎం ప్రకటించారు. అధికారంలో ఉన్నప్పుడు హరీశ్‌రావు, కేటీఆర్ ఇసుక దోపిడీకి పాల్పడ్డారని, ఆ మాఫియాకు నాయకత్వం వహించింది వారిద్దరేనని ఆరోపించారు. ''మైనింగ్ శాఖ తొలుత హరీశ్ దగ్గర ఉండేది. ఆయన అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్నారని కేసీఆర్ ఆ శాఖను తొలగించారు. కొడుకు, అల్లుడి మధ్య పంచాయితీ కారణంగా ఆ శాఖను కేటీఆర్‌కు అప్పగించారు. వారి అక్రమాలను బయటకు తీస్తాం'' అని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఐదేళ్లపాటు హరీశ్, కేటీఆర్ ఆ శాఖను తీసుకుని, వేలాది కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. ఇప్పుడు మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు అప్పట్లో ఇసుక మాఫియాలో భాగస్వాములని చెప్పారు. వారి పదేళ్ల దోపిడీ ప్రజలకు అర్థమవుతుందని బెంబేలెత్తుతున్నారని వ్యాఖ్యానించారు. ఇసుక, లీజు మాఫియా, జరిమానాలు వేసి.. ఆ తర్వాత తగ్గించి వారిని పార్టీలోకి తీసుకున్న ఉదంతాలపై విచారణ చేయిస్తామని, ఒక్కొక్కరి సంగతి తేలుస్తామని సీఎం హెచ్చరించారు. ప్రభుత్వ ఆదాయానికి ఎక్కడ గండిపడినా, ఎలాంటి తప్పిదాలు జరిగినా ఎవర్నీ ఉపేక్షించబోమని సీఎం రేవంత్ హెచ్చరించారు. అందరి నిగ్గు తేలుస్తానన్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించిచర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీపైనా సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. ''రాఘవ కన్‌స్ట్రక్షన్ నుంచి సీనరేజీ చార్జీ కింద రూ.1,52,97,825.. పర్మిట్ ఫీజు కింద రూ.1,22,25,446 ప్రభుత్వం కట్టించుకుంది. ఇది ఏదో బీఆర్ఎస్ నేతలు కనిపెట్టి వారు ఫిర్యాదు చేస్తే తీసుకున్న చర్య కాదు. ప్రభుత్వమే స్వయంగా వివరాలు సేకరించింది. ఆ సంస్థకు నోటీసులిచ్చింది. దాని నుంచి సర్కారుకు రావాల్సిన బకాయిలను రాబట్టడమే కాకుండా, తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చాం'' అని వివరించారు. ఇందులో విపక్షం ఫిర్యాదు లేదని, మరెవరో చెప్పలేదని, ఉద్దేశపూర్వకంగా ఒక మంత్రిపై బురదజల్లాలని, అక్కసు వెళ్లగక్కాలని, వారు అనుకున్న పైరవీలకు ఆ మంత్రి సహకరించడం లేదని ఆయనపై ఒత్తిడి తీసుకువచ్చి బ్లాక్‌మెయిల్ చేయాలనుకున్నారని ఆరోపించారు. ఇటువంటివి ఇంకెక్కడైనా జరుగుతాయేమో కానీ, తమ ప్రభుత్వంలో సాగవని, అటువంటి బ్లాక్ మెయిల్‌కు ప్రభుత్వం భయపడబోదని స్పష్టం చేశారు.

**రాఘవకు, మంత్రి పొంగులేటికి సంబంధం లేదు: సీఎం**

రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి, మంత్రి పొంగులేటికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ''ఇసుక మాఫియాలో మంత్రులకు ప్రమేయం ఉంటే ప్రభుత్వం నోటీసులిస్తుందా? నోటీసులిచ్చి పన్నులు వసూలు చేయడం జరుగుతుందా!? రాఘవ కన్‌స్ట్రక్షన్లో పొంగులేటికి ప్రత్యక్ష సంబంధం ఉంటే ఈరోజు నోటీసులిచ్చి, ఆదాయం రాబట్టుకునే ప్రయత్నం చేస్తామా?'' అని ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణల్లో ఏ రెడ్డి అయినా మరో రెడ్డికి దూరపు బంధువో, దగ్గర బంధువో అయి ఉంటారని వ్యాఖ్యానించారు. ''సొంత అన్నదమ్ముల ఆస్తుల పంపకాల్లోనే తేడాలొస్తున్నాయి. కేటీఆర్, కవిత ఇద్దరూ కేసీఆర్ సంతానమే. పంపకాల్లో తేడాలు రావడంతో సొంత చెల్లినే ఇంట్లో నుంచి మెడలు పెట్టి బయటకు పంపారు. అన్నాచెల్లెళ్లకే ఆస్తి తగాదాలున్నప్పుడు.. పొంగులేటి కుటుంబ సభ్యులకో.. బంధువులకో గొడవలుంటే మంత్రికి ఏం సంబంధం'' అని ప్రశ్నించారు. సొంత చెల్లినే ఇంట్లో నుంచి, పార్టీ నుంచి వెళ్లగొట్టి దోపిడీకి పాల్పడిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిదని మండిపడ్డారు. ''బీఆర్ఎస్ ఎటువంటి బురదజల్లినా భయపడేది లేదు. మంత్రులను బ్లాక్ మెయిల్ చేసి భూములను రాయించుకుందామనే పప్పులుడకవు. ఇతర విషయాలను పొంగులేటికి ముడిపెట్టి, ఆయన్ను బెదిరించి, లొంగదీసుకోవాలనే ప్రయత్నం దిక్కుమాలిన చర్య. ఇలాంటి దిక్కుమాలిన ప్రయత్నాలు చేస్తే బీఆర్ఎస్‌కు ప్రయోజనం ఉండదు'' అని స్పష్టం చేశారు. రాష్ట్ర ఖజానాకు ఒక్క రూపాయి కూడా గండి పడకూడదని, ప్రతి పైసా ఖజానాకు చేరాలని మంత్రులు, అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని సీఎం రేవంత్ చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక ఆదాయం పెరిగిందని తెలిపారు. ''మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-25లో సర్కారుకు సీనరేజీ ద్వారా 721 కోట్ల ఆదాయం వచ్చింది. 2025-26లో అది 972 కోట్లకు చేరింది. అంటే, ఆదాయాన్ని 35 శాతం పెంచాం. ఇసుక మాఫియాను నడిపి, దోపిడీకి పాల్పడిందే బీఆర్ఎస్'' అని ఘాటుగా విమర్శించారు.

# మూసీ ప్రక్షాళనపై వెనక్కి తగ్గేలేదు

- రాజకీయంగా, న్యాయపరంగా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుతగిలినా ఊరుకునేది
- శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయానికి శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 28:

తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన మూసీ నది ప్రక్షాళన, అభివృద్ధి విషయంలో ఎవరు అడ్డుతగిలినా ఊరుకునేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుకు రాజకీయంగా, న్యాయపరంగా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ నది ఒడ్డున ఉన్న మంచిరేవులలో శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం హాట్టాపిక్గా మారింది. మంచిరేవుల ప్రాంతంలో ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి, మూసీ ప్రాజెక్టు అడ్డంకులపై బహిరంగంగా స్పందించారు. సుమారు 45 ఏళ్లుగా ఈ ప్రాంత రాజకీయాల్లో ఉంటూ, అన్ని రకాల పదవులను అనుభవించిన ఒక కుటుంబం ఇప్పుడు ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. ఆ కుటుంబానికి చెందిన అక్క కొడుకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్లో కేసు వేయడానికి ద్వారా ప్రాజెక్టును నిలిపివేయాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును ప్రభుత్వం కేవలం సుందరీకరణగానే కాకుండా, నగర పర్యావరణ సమతుల్యతను కాపాడే ఒక భారీ ప్రణాళికగా చూస్తుంది. అయితే పర్యావరణ నిబంధనల సాకుతో లేదా, ఇతర రాజకీయ కారణాలతో ఈ ప్రాజెక్టుపై ఎన్జీటీలో కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులు కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా చేస్తున్నారని ప్రభుత్వం భావిస్తోంది. సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధి నీకు పట్టదా? అంటూ ఆయన మాజీ మంత్రి కుటుంబాన్ని ప్రశ్నించారు. నీ పుత్ర రత్నం కేసు వేశాడు. ఈ ప్రాంత ప్రజల కోసం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వెంటనే వెనక్కి తీసుకోండి అని రేవంత్ రెడ్డి సూచించారు. ఒక వేళ మొండిగా ముందుకెళ్తే, ఈ ప్రాంత ప్రజలే వారిని బహిష్కరించే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. తాము చేయలేనిది ఎవరూ చేయొద్దనే అక్కసుతో కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు . ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో ఎన్నో పదవులు అనుభవించిన ఆ అక్క కొడుకు అభివృద్ధిని అడ్డుకోవడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు. ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజా ప్రతినిధిగా ఉండే అర్హత ఉందా? మా అక్కకు ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా.. నీ పుత్ర రత్నం నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్లో వేసిన కేసును వెనక్కి తీసుకోండి లేకపోతే ప్రజలే మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారు . మీ వెనుక ముసుగు తొడుక్కున్న వారికి కూడా చెబుతున్నా ఇలాగే వ్యవహరిస్తే ఇప్పుడున్న స్థానం కూడా వారికి ఉండదు . అని అన్నారు. ఒక చారిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భమని అన్నారు. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇది జరుగుతుందని అనుకోవట్లేదని శివుని ఆజ్ఞ దైవేచ్ఛతో జరుగుతున్న ప్రోగ్రామ్గా అభిప్రాయపడ్డారు. 8 ఎకరాల్లో 700 కోట్లతో ఆలయాలు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉందని గుర్తు చేశారు. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవింపై చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాం. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే.. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. దేశంలో సముద్రపు ఒడ్డు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే.. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా ఉపయోగించుకోలేదు . అని చెప్పారు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్యకారకంగా మారింది. గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ చరిత్ర కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది . ఢిల్లీ లాంటి నగరాల్లో కాలుష్యంతో జన జీవనం స్తంభించిన పరిస్థితి . అలాంటి నగరాల నుంచి మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనంను అడ్డుకోవడం ఏ సంస్కృతి? హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునర్నిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడర్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారు.మూసీ పరివాహ కంలో మతసామరస్యానికి చిహ్నంగా ఒక మసీదు, నాగోల్ ప్రాంతంలో ఒక చర్చిని నిర్మించబోతున్నాం. గోదావరి జలాలను తరలించి మూసీలో నిరంతరం నీరు పారేలా చర్యలు తీసుకుంటున్నాం . మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు . ఆ ప్రజల కష్టాలు చూడలేని వారు రాయి కంటే కఠినాత్ములు. మానవ తప్పిదాలను సరిదిద్దకపోతే చరిత్ర మనల్ని క్షమించదు . మూసీ పరివాహక ప్రజాప్రతినిధులు మూసీ ప్రక్షాళన చెయ్యాల్సిందే అని రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇస్తున్నారు . కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారు ఆరు నూరైనా అక్కడి సూర్యుడు ఇక్కడ మొలిచినా.. ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష . రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం . ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు . ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం. ఇది ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి.. ప్రజలే మాకు దేవుళ్లు.. అంతిమంగా వారి ఆకాంక్షల మేరకే ముందుకు వెళతాం.

## పేరంట్స్‌ను చూసుకోకపోతే వేతనాల్లో కోత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 28:

కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యతను విస్మరిస్తున్న పిల్లలకు బుద్ధి చెప్పేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లును రూపొందిస్తోంది. తల్లిదండ్రుల పోషణను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా కోత విధించి, ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బాధ్యతను మరిచిన వారికి ఆర్థికంగా కఠిన శిక్ష విధించడం ద్వారా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ చట్టం ప్రకారం, తమ పిల్లలు తమను పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేస్తే, విచారణ అనంతరం సదరు ఉద్యోగి వేతనం నుంచి 15 శాతం గరిష్టంగా రూ. 10,00 కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల వృద్ధులు కోర్టులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఒకే తల్లిదండ్రులకు ఇద్దరు ముగ్గురు సంతానం ఉండి, వారంతా ఉద్యోగులైతే.. ఆ కోత మొత్తాన్ని అందరి జీతాల నుంచి సమానంగా వసూలు చేస్తారు.తల్లిదండ్రులకు కనీస అవసరాలైన ఆహారం, వస్త్రాలు, నివాసం కల్పించకపోవడం లేదా అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించకపోవడాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యంగా పరిగణిస్తుంది. వేధింపులకు గురిచేసినా, ఒంటరిగా వదిలేసినా ఈ చట్టం కింద చర్యలు ఉంటాయి. అయితే, తల్లిదండ్రులకు సొంతంగా పెన్షన్, అద్దెలు లేదా ఇతర స్థిరమైన ఆదాయ మార్గాలు ఉంటే ఈ నిబంధనలు వర్తించవు. కేవలం పూర్తిస్థాయిలో పిల్లలపై ఆధారపడి ఉండి, నిరాదరణకు గురయ్యే వృద్ధులకు మాత్రమే ఇది వర్తిస్తుంది.ఈ బిల్లులోని మరో విశేషం ఏమిటంటే, ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితం కాదు. ప్రైవేటు రంగంలో పనిచేసేవారు, ఐటీ ఉద్యోగులు, చివరికి ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సాధారణంగా ప్రభుత్వ నిబంధనలు కేవలం ప్రభుత్వ రంగంపైనే ప్రభావం చూపుతాయి, కానీ తెలంగాణ సర్కార్ సామాజిక బాధ్యత దృష్ట్యా అన్ని వర్గాల వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించాలని ఈ విస్తృత నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో, ముఖ్యంగా పట్టణీకరణ పెరిగాక వృద్ధ తల్లిదండ్రులను భారంగా భావించే ధోరణి పెరుగుతోంది.






# యుద్ధలోకి హౌతీలు!

(మొదటి పేజీ తరువాయి)

యెమెన్‌లోని ఇరాన్ అనుకూల హౌతీ గ్రూపు కూడా యుద్ధంలోకి దిగింది. ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని శనివారం క్షిపణులు ప్రయోగించింది. యుద్ధం మొదలైన సమయంలోనే హౌతీలు ఇరాన్‌కు మద్దతుగా రావొచ్చని భావించినా ఇప్పటివరకు సంయమనం పాటించారు. ఇరాన్‌కు అవసరమైతే తాము రంగంలోకి వస్తామని , అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని శుక్రవారమే ప్రకటించారు. ఆ మరునాడే ఇజ్రాయెల్‌పైకి దాడులు చేపట్టడం గమనార్హం.



ఎర్ర సముద్రం నుంచి అరేబియా సముద్రంలోకి వచ్చే కీలకమైన 'బాబ్ అల్ మందేబ్' జలసంధిపై హౌతీలకు పట్టుంది. హోర్ముజ్ జలసంధి లాగే ఇది కూడా కేవలం 30 కిలోమీటర్ల వెడల్పు ఉన్న మార్గం. యూరప్ దేశాల నుంచి సూయజ్ కెనాల్, ఎర్ర సముద్రం మీదుగా ఆసియా దేశాల మధ్య వాణిజ్యం జరుగుతుంది. ఇప్పుడు 'బాబ్ అల్ మందేబ్'లో నౌకలపై హౌతీలు దాడి చేస్తే.. సముద్ర రవాణాకు ఇబ్బంది తప్పదు. అదే జరిగితే చమురు ధరలు మరింత పెరగడం ఖాయమన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# మేం చెప్పినట్టు వింటేనే ప్రశాంతత, అభివృద్ధి..

(మొదటి పేజీ తరువాయి)

దాడులు కొనసాగిస్తామని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ కూడా గట్టిగా ప్రతిస్పందిస్తున్న సంగతి తెలిసిందే. పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ క్రమంలో పొరుగు దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ వార్నింగ్ ఇచ్చారు. గల్ఫ్ దేశాలపై దాడులు ఆగాలన్నా, ప్రశాంతత నెలకొని అభివృద్ధి జరగాలన్నా తమ మాట వినాల్సిందేనని తేల్చి చెప్పారు. గల్ఫ్ దేశాలపై దాడులు ఆగాలన్నా, ప్రశాంతత నెలకొని అభివృద్ధి జరగాలన్నా మా మాట వినాలి. ఆయా దేశాల గగన తలాలను వాడుకోవడానికి అమెరికా, ఇజ్రాయెల్‌కు అనుమతి ఇవ్వకూడదు. మేము ఏ దేశంపైనా ముందస్తు దాడులు చేయబోం. కానీ, మా మౌలిక సదుపాయాలు, అణు, ఆర్థిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటే మాత్రం చూస్తూ ఉరుకోం. ప్రతీకారం తీర్చుకుంటాం. శత్రు స్థావరాలు భూస్థాపితం అయ్యే వరకు దాడులు చేస్తాం. శత్రువులకు సహకరించిన వారిని కూడా వదలం అని మసూద్ పెజెష్కియాన్ హెచ్చరించారు. తమ గగన తలాలను వినియోగించుకుని ఇరాన్‌పై దాడులు చేస్తున్న అమెరికా, ఇజ్రాయెల్‌కు గల్ఫ్ దేశాలు అనుమతి నిరాకరించాలని పెజెష్కియాన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జోర్డాన్, ఇతర పశ్చిమాసియా దేశాలకు పెజెష్కియాన్ సూచించారు.

## పైపైకి చికెన్ ధరలు..

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారులు చెబుతున్నారు. ఈ ఏడాది మొదట్లో ఫారాలవద్ద లైవ్ కోడి ధర రూ.100 నుంచి రూ.120 ఉంటేప్రస్తుతం రూ.170 నుంచి రూ.190 పలుకుతోంది. డిమాండ్ తగ్గట్టు కోళ్ల ఉత్పత్తి లేదు.. వేసవిలో ఉష్ణోగ్రతలు అధికమైతే ఉక్కబోతకు గురై కోళ్లు మృత్యువాతపడి ధరలు పెరిగే అవకాశముందని రైతులుపేర్కొంటున్నారు.

**పడిపోతున్న గుడ్డు ధర**

కోడిగుడ్డు ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో పౌల్ట్రీ పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోపడింది. మొన్నటిదాకా పెరిగిన ధరలుఇప్పుడు సగం ధరకు పడిపోవడంతో ఫామ్ యజమానులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పశ్చిమాసియాలో ఇరాన్ఇజ్రాయెల్ మధ్య యుద్ధ పరిస్థితుల కారణంగావిమానాలు, పోర్టులు ప్రభావితమై గల్ఫ్దేశాలకు గుడ్ల ఎగుమతులు నిలిచిపోయాయి.దీంతో దేశవ్యాప్తంగా సరఫరా అధికమైధరలు క్షీణించాయి. ప్రస్తుతం నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ ధర రూ.4.26గా ఉండగా,స్థానిక మార్కెట్లలో రూ.4.00 కె పడిపోయింది. ఈ పరిస్థితితో పౌల్ట్రీ రంగానికి కోట్లనష్టం వాటిల్లుతున్నట్లు తెలుస్తోంది.

**ఏప్రిల్ ఒకటి నుంచి చికెన్ షాపులు బంద్..**

రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ఒకటి నుంచి చికెన్ షాపులు బంద్చేయనున్నట్లు రాష్ట్ర చికెన్ షాపు ఓనర్స్ అసోసియేషన్ ప్రకటించింది. ఇటీవల హైదరాబాదులో మీడియా సమావేశంలో అసోసియేషన్ నాయకులు ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. పౌల్ట్రీకంపెనీలు తమకు ఇవ్వాల్సిన మార్జిన్ ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రోజురోజుకు చికెన్ ధరలు పెరుగుతున్నా తమకు వచ్చే లాభం మాత్రం తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రస్తుతం కిలో చికెన్ పేపర్ రేటు రూ.360 నుంచి రూ. 370వరకు ఉండగా, షాపు నిర్వహణ కోసం ఆధరపై మరో పది రూపాయలు అదనంగాకలిపి అమ్మాల్సి వస్తుందని యజమానులు పేర్కొంటున్నారు . అయితే వినియోగదారులు మాత్రం పేపర్ రేటుకే ఇవ్వాలని పట్టుబడుతుండటంతో కస్టమర్లతో గొడవలు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా రాములోరి పట్టాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)

కళ్యాణం, శ్రీ రామ పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు..

**వైభవంగా రాములోరి పట్టాభిషేకం..**

భద్రాచలం పుణ్యక్షేత్రంలో మిధుల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన రాములోరి పట్టాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. తొలుత రామాలయంలోని భద్రుని మండపంలో శ్రీ స్వామివారి పాలకులకు అభిషేకం జరిపారు. తదుపరి భాజా భజంత్రీలు, సన్నాయి మేళాలు, కోలాట నృత్యాలు నడుమ స్వామివారిని పల్లకిపై ఊరేగింపుగా మిధులా ప్రాంగణం కు తీసుకొచ్చారు. శిల్పకళా శోభిత మండపంపై స్వామివారిని వేంచేయింప చేశారు. అర్చక స్వాములు తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం గావించారు., అనంతరం స్వామివారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలను ధరింప చేశారు. ఈ సందర్భంగా ఈ ఆభరణాలను అర్చక స్వాములు భక్తులకు చూపిస్తున్న సమయంలో భక్తులు తన్మయానికి లోనయ్యారు.తదుపరి శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. ఋగ్వేదము, సామవేదము, అధర్వణ వేదము, శుక్ల యజుర్వేదము, రామాయణం,విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణములను వేద పండితులు ఈ సందర్భంగా పఠించారు. అనంతరం పుష్కర నది జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ గావించారు. ఈ భూమండలానికి రారాజుగా ఉండాలని ప్రోక్షణ నిర్వహించారు. స్వామివారికి హారతి ఇచ్చారు. భక్తుల చేత పలు స్తోత్రాలను పఠింప చేశారు. భక్తులపై పుణ్య నది జలాలు చల్లారు.

**వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్..**

భద్రాచలంలో శనివారం నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హాజరయ్యారు. సారపాక హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర గవర్నర్ కు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి గవర్నర్ భద్రాచల రామాలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మిధుల ప్రాంగణంకు చేరుకొని శ్రీరామ పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. స్వామివారికి ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు అందజేశారు. శ్రీరామ పట్టాభిషేకాన్ని గవర్నర్ కనులారా తిలకించారు. ఈ వేడుకలో గవర్నర్ తో పాటు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, చేనేత, శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ దొర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పి రోహిత్ రాజ్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, రామాలయం ఈవో దామోదర్ రావు, ఆలయ అర్చకులు, వేద పండితులు,భక్తులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మెట్రో స్వాధీన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 28:

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. ఖనిజాలపై ఏటా ఆదాయం పెరుగుతోందని తెలిపారు. మైనింగ్ శాఖలో అనేక అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆరోపించారు. తాను అన్ని ఆధారాలతోనే మాట్లాడుతున్నానన్నారు. తెలంగాణకు వచ్చే ప్రతి రూపాయిని కాపాడుకోవాలని కోరారు. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎల్‌అండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది.

సంచిక: 302 వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి ఆదివారం, మార్చి 29, 2026

# కల్తీ 'మిక్చర్' గుట్టురట్టు




## : ప్రజల ప్రాణాలతో చెలగాటం!
## మైలార్‌దేవ్‌పల్లిలో అపరిశుభ్ర అడ్డాపై పోలీసుల పంజా.. ముగ్గురు కల్తీ రాయుళ్ల అరెస్ట్




మైలర్ దేవ్ పల్లి, మర్చి 28 ( వార్త వేదిక సూర్య ) :
మీరు తినే మిక్చర్ కరకరలాడుతోందా? మీరు ఇష్టంగా తాగే టీలో ముంచుకునే ఉస్మానియా బిస్కెట్ రుచిగా ఉందా? అయితే జాగ్రత్త! ఆ రుచి వెనుక ప్రాణాంతక రసాయనాలు ఉండవచ్చు. కాసుల కోసం కళ్లు మూసుకుపోయిన కల్తీ రాయుళ్లు సామాన్యుల కడుపు కొడుతున్నారు. బాబుల్ రెడ్డి నగర్, లక్ష్మిగూడ పరిసరాల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న 'మృత్యువు' తయారీ కేంద్రాలపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు, హెచ్-ఫాస్ట్ బృందం శనివారం విరుచుకుపడింది. రంగులు.. కెమికల్స్.. కుళ్ళిన నూనె! అపరిశుభ్రమైన షెడ్లు.. ఈగలు ముసిరే వాతావరణం.. వాడేసిన కుళ్ళిన నూనె.. ఇవీ ఈ కల్తీ కేంద్రాల అసలు స్వరూపం. అరుణ్ కుమార్ ఫుడ్ కంపెనీ, అంజనీ ఫుడ్స్, జైన్ ఫుడ్స్ పేర్లతో సాగుతున్న ఈ అక్రమ దందాలో నిబంధనలన్న మాటే వినిపించదు. అరుణ్ కుమార్ ఎటువంటి అనుమతులు లేకుండా రసాయనాలు కలిపిన మిక్చర్‌ను మార్కెట్లోకి వదులుతున్నాడు. మస్తాన్ రెడ్డి అపరిశుభ్ర అడ్డాలో ఉస్మానియా బిస్కెట్లు, చిక్కీలు వండుతూ చిన్నారుల ఆరోగ్యంతో ఆడుకుంటున్నాడు. విశాల్ జైన్ హానికరమైన రంగులు, పౌడర్లను వాడుతూ కల్తీ నామ్‌కీన్‌ను నగరంలోని షాపులకు సరఫరా చేస్తున్నాడు. ఖరీదైన రసాయనాలు.. చౌకబారు పద్ధతులు!

పోలీసుల దాడుల్లో వెలుగుచూసిన అంశాలు షాకింగ్‌కు గురిచేస్తున్నాయి. సోడియం హైడ్రోసల్ఫైట్, లెమన్ ఎల్లో కలర్స్, క్యులినరీ ఎసెన్స్ వంటి ప్రమాదకర రసాయనాలను యథేచ్ఛగా వాడుతున్నారు. సుమారు రూ. 3,35,100 విలువైన 99 కార్టన్ల కల్తీ పదార్థాలు, వేల కిలోల మిక్చర్, పిండి పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



## అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆవరణలో గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య

మైలర్ దేవ్ పల్లి, మర్చి 28 ( వార్త వేదిక సూర్య ) :
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో శనివారం ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. యూనివర్సిటీ ప్రాంగణంలోని ఒక చెట్టుకు గుర్తు తెలియని యువకుడు ఉరివేసుకుని మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు రాజేంద్రనగర్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చెట్టుకు వేలాడుతున్న యువకుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, ప్రాథమిక విచారణ అనంతరం పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో అతని వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆత్మహత్యా? లేక మరేదైనా కారణాలు ఉన్నాయా? అనే అనుమానాస్పద మృతి కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో అతని వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆత్మహత్యా? లేక మరేదైనా కారణాలు ఉన్నాయా? అనే అనుమానాస్పద మృతి కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు.

## శ్రీ శ్రీ వేణు గోపాల స్వామి ఆలయాని దర్శించుకున్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మార్చి 28 ( వార్త వేదిక సూర్య):-



డిండి మండల పరిధిలోని దేవత పల్లి తాండా లో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ వేణు గోపాల స్వామి ఆలయాని దర్శించుకున్న ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి.ఆర్.ఎస్ .బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో ఆలయ పూజరీ కిషన్ భావోజీ మాజీ ఎంపీటీసీ సారిస్య నాయక్. ప్రకాష్.లాల్చిరం ఉప సర్పంచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## పోల్య నాయక్ తండ మండల స్థాయి టోర్నమెంట్ గెలుపొందిన జట్టు కు ప్రథమ బహుమతి అందించిన బి.ఆర్.ఎస్ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మార్చి 28 ( వార్త వేదిక సూర్య):-




శనివారం రోజు దేవరకొండ నియోజకవర్గ చందపేట మండల పోల్యనాయక్ తండలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి మరియు సిల్ట్ ను - బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అందజేశారు అనంతరం వారిని ఆర్గనైజేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక దీ=ూ సర్పంచ్ గోపాల డాక్టర్ లక్ష్మణ్ ఉప సర్పంచ్.నరేశ్ సర్పంచ్ మూడు దండ్ల వెంకట్రామ్.నరేశ్ ఎంపీటీసీ మాజీ వద్ది కుమార్ లక్కీ సాయి.కుమార్.జైపాల్ .ఆర్గనైజర్ మరియుయూత్ అధ్యక్షుడు జట్టు సభ్యులు మరియు తండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జలమండలి సత్వర స్పందన: భవానీ నగర్ జలాశయంపై
# తగ్గిన ట్యాంకర్ల భారం



మైలర్ దేవ్ పల్లి, మర్చి 28 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని భవానీ నగర్ నీటి జలాశయంపై గత కొంతకాలంగా కొనసాగుతున్న ట్యాంకర్ల ఒత్తిడికి తెరపడింది. అత్తాపూర్ సివిల్ ఫోరం (ఎ సి ఎఫ్) మరియు హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులు సుమారు రెండు వారాల క్రితం చేసిన విన్నపాన్ని పరిగణనలోకి తీసుకున్న జలమండలి యంత్రాంగం, పీ అండ్ టీ కాలనీలోని నీటి నింపే కేంద్రం (ఫిల్లింగ్ పాయింట్) లో కార్యకలాపాలను పునఃప్రారంభించింది. గతంలో కేవలం భవానీ నగర్ కేంద్రంపైనే ఆధారపడటంతో ట్యాంకర్ల రద్దీ పెరిగి నీటి సరఫరాలో జాప్యం జరుగుతుండేది. ఇప్పుడు రెండు కేంద్రాల మధ్య ట్యాంకర్ల భారాన్ని సమర్థవంతంగా పంపిణీ చేయడంతో నీటి సరఫరా నిర్వహణ మెరుగుపడింది. అధికారుల ఈ సత్వర స్పందన పట్ల ఏసీఎఫ్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గంధంగూడ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు, శ్రీనివాస నగర్‌లో నిర్మించిన 2 ఎంఎల్ సామర్థ్యం గల నీటి జలాశయాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ఏసీఎఫ్ కోరింది. ఇది అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల ప్రాంతాలకు నీటి కష్టాలు తప్పుతాయని వారు పేర్కొన్నారు. సాయి బాలాజీ నగర్ మరియు యాదయ్య నగర్‌లోని కొన్ని లేన్లలో కొత్త నీటి పైప్‌లైన్ల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తిస్తూ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కి ఏసీఎఫ్ ప్రతినిధులు ప్రతిపాదన లేఖను సమర్పించారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం అభినందనీయమని వారు ఈ సందర్భంగా కొనియాడారు.



## కార్మిక హక్కుల రక్షణకై పోరాడుదాం : సిఐటియు

నల్లగొండ బ్యూరో, మార్చి 28



(వార్తా వేదిక సూర్య )
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక హక్కుల రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పరిశ్రమల కార్మికుల స్థితిగతులపై పట్టణంలోని పలు రైస్ మిల్లులలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీహార్ ఇతర రాష్ట్రాల నుండి వలసలు వచ్చి ఇక్కడ రైస్ మిల్లులో హమాలీ పనులతో పాటు మిల్ డ్రైవర్లుగా ఇతర పనులు చేస్తున్నారని అన్నారు. వలస కార్మికుల చట్టం అమలు చేయాలని వారికి నివాసయోగ్యం ఆహారం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత యజమాన్యాలపై ఉందని అన్నారు. ప్రభుత్వాల నుండి రైస్ మిల్ యాజమాన్యాలకు రావలసిన బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో యాజమాన్యాలు ఇబ్బందులకు గురవుతున్నారని సర్వేలో తెలిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు రాజేష్ మితిలేష్, రాము వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ తీరాన ఆధ్యాత్మిక శోభ

## ఓంకారేశ్వరాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టితో కలిసి భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మైలర్ దేవ్ పల్లి, మర్చి 28 ( వార్త వేదిక సూర్య ) :
పునరుజ్జీవనం కేవలం పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదని, అది మన సంస్కృతిని, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం కూడా అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మంచిరేవులలో, మూసీ నదీ తీరాన వెలసిన పురాతన ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి అత్యంత వైభవంగా శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్ని. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మూసీ తీరం మళ్ళీ తన పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ఆకాంక్షించారు. పురాతన ఆలయాలను పునరుద్ధరించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు ప్రాంతీయ అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ దైవ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అని ఆయన పేర్కొన్నారు. ప్రజల పట్ల నిబద్ధత, సంకల్పం మరియు చిత్తశుద్ధితో కూడిన పాలనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలే దైవంగా భావించి, వారి ఆదేశాల మేరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

## సన్నాహక సమావేశంలో వక్తల పిలుపు



నల్లగొండ బ్యూరో, మార్చి 28 (వార్తా వేదిక సూర్య )

మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా నిర్వహించనున్న కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 19న నల్గొండ లో జరిగే పూలే--అంబేద్కర్ జన జాతరను విజయవంతం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈరోజు ఎంవీన్ ట్రస్ట్ భవనంలో జరిగిన సన్నాహక సమావేశం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రముఖ అడ్వకేట్ దర్శనం నరసింహ, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నేలపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ..భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమాజంలో కుల వివక్షత ఇంకా కొనసాగుతుండటం బాధాకరమని పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశం అభివృద్ధి చెందినప్పటికీ, కులం--మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టడం ఆందోళనకరమన్నారు.సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సరైన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల వారి హక్కులు హరించబడుతున్నాయని, అభివృద్ధి అడ్డంకులు ఎదురవుతున్నాయని అన్నారు.

మహనీయులు తమ జీవితాలను పణంగా పెట్టి సాధించిన హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని, నేటికీ అణిచివేత, వివక్ష, దాడులు కొనసాగుతున్నా వాటిని ఖండించే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్య, ఉపాధి రంగాలలో నిధులు పెంచాలని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక భద్రత కోసం పూలే--అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ 19న నల్లగొండ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జరిగే పూలే--అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే, ఏప్రిల్ 1 నుండి 14 వరకు నియోజకవర్గ కేంద్రాలలో సన్నాహక సమావేశాలు, మండల కేంద్రాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తీర్మానించారు. ఈ సన్నాహాకా సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారీ ఐలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు బండ శ్రీశైలం, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవీందర్,రేఖల సైదులు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, సిఐటియు జిల్లా కార్యదర్శి మహమ్మద్ సలీం, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగోని సీతారాములు, ఎం వి ఎన్ ట్రస్టు భవన్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్సీ సంక్షేమ సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు రాయల సీతారాములు ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బిక్షమయ్య ప్రముఖ కవి రచయిత బండారు శంకర్, ప్రముఖ కవి అడ్వకేట్ మోత్కూరి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఔటా రవీందర్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు, జిల్లా ఆఫీసు బేరర్స్ గాదె నరసింహ, కోడి రెక్క మల్లయ్య, ఒంటపాక కృష్ణ, బొల్లు రవీందర్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, బొంగరాల వెంకన్న, నల్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేత

గట్టుప్పల.మర్చి 28.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త ఖమ్మం యాదయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబన్నీ స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించి సర్పంచ్ నామని జగన్నాథం 10,000 మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం 10,000 ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దండు యాదగిరి రెడ్డి ,ఉప సర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య,వార్డు సభ్యులు లాడే యాదయ్య, చెరిపెల్లి వెంకటేశం, పెదగాని నరేందర్, పున్న శివ, కాంగ్రెస్ నాయకులు భీమగాని మల్లేష్, పగిళ్ల యాదయ్య, ఇడం గణేష్, ఖమ్మం రాములు, నరసింహ, రామస్వామి, పాండు, శేఖర్, శ్రీనివాస్ , దుబ్బాక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

### -బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ మార్చి 28 ( వార్త వేదిక సూర్య ):-



ప్రతి ఒక్కరూ మాల్ గడ్డ ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం దేవరకొండ మండలంలోని మాల్ గడ్డ ముత్యాలమ్మ తల్లినీ బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ,అంజి, అంజయ్య ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి



### సీపీఎం

నల్లగొండ బ్యూరో, మార్చి 28 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరికీ తక్షణమేప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.శనివారం స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి కి మెమోరండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం మాట్లాడుతూ.. ఈ ఆందోళన సుమారు నాలుగు సంవత్సరాలు నుండి చేస్తున్నప్పుడు కూడా ప్రభుత్వ అధికారులు గానీ ఇక్కడున్న మంత్రి గాని పట్టి పట్టినట్టు ఉండడం పేదల పట్ల ఇంత నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని చెప్పేసి. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్న అని చెప్తున్నా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మంత్రి పేదల పట్ల ఇంత కనికరం లేకుండా ఆయన పదవిలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా కూడా అనేకమార్లు విన్నపాలు, విజ్ఞప్తులు చేసినప్పటికీ కూడా ఇవ్వడానికి చేతులు రావట్లేదు. పట్టణంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరూ కిరాయిలు కట్టుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నప్పటికీ కూడా అనేకసార్లు ధర్నాలు పోరాటాలు నిర్వహించినప్పటికీ రేపు ఇస్తాం మాకు ఇస్తామని చెప్పేసి సర్వేలన్నీ నిర్వహించి నవంబర్ 20వ తారీకు నాడు పేపర్లన్ని రెడీ చేసి ఇస్తామని చెప్పేసి ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికలు గ్రామపంచాయతీ ఎన్నికలు అన్ని అయిపోయినాయి కూడా ఇప్పటికి ఇవ్వడానికి కూడా అధికారులకు గాని మంత్రి దాటవేసే ధోరణి సరైంది కాదని ఈ సందర్భంగా తెలియజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ.. వీరందరూ కూడా నిజమైన లబ్ధిదారులు వీరి కోసం మంత్రి తమ నిధుల నుంచి పెట్టి అక్కడ పనులు చేయిస్తామని చెప్పినప్పుడు కూడా సగం పనులు మధ్యలో ఆగిపోయిన పరిస్థితి అక్కడ మళ్ళీ అసాంఘిక కార్యక్రమాలకు నిలువుగా మారే పరిస్థితి ఉన్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని లబ్ధిదారులకు ప్రొసిడిన్సు ఇల్లు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, డబల్ బెడ్ రూమ్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట. రవీందర్. కమిటీ సభ్యులు గంజి రాజేష్ సిహెచ్ అనురాధ. గౌసియా బేగం సిరాజ్ పగిళ్ల శీను, గిరిజ ఎస్.కె లతీఫ్ విజయలక్ష్మి జయమ్మ గణేష్ రాధా. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల నల్గొండలో సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం



నల్లగొండ బ్యూరో, మార్చి 28 (వార్తా వేదిక సూర్య )

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ) నల్గొండ, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి మార్చి 4 వరకు జీవన నైపుణ్యాలు, సానుకూల మనస్తత్వశాస్త్రం అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థినులను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాస రాజు అభినందించి, విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి, జీవితంలో విజయం పొందడానికి జీవన నైపుణ్యాలు అనేవి చాలా అవసరం అని, లైఫ్ స్కిల్స్‌ను అలవరచుకుంటూ, పాజిటివ్ సైకాలజీని జీవనశైలిగా మార్చుకున్నప్పుడు ప్రతి రోజూ ఉల్లాసంగా, అర్థవంతంగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ కొమ్ము నరేష్ మాట్లాడుతూ, మన నిత్య జీవితంలోని అవసరాలను, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన సామర్థ్యాలే 'జీవన నైపుణ్యాలు' అని, పాజిటివ్ సైకాలజీ మనలోని బలాలు, సంతోషం మరియు నైతిక విలువల గురించి చర్చిస్తుంది అని తెలియజేశారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ,నేటి వేగవంతమైన ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం ఉంటే సరిపోదని, వ్యక్తిగత ఎదుగుదలకు, మానసిక ప్రశాంతతకు లైఫ్ స్కిల్స్ మరియు పాజిటివ్ సైకాలజీ మధ్య సమన్వయం ఎంతో అవసరం అని, లైఫ్ స్కిల్స్ మనకు 'పని చేసే నైపుణ్యాన్ని' ఇస్తే, పాజిటివ్ సైకాలజీ ఆ పనిని 'ఉత్సాహంగా చేసే మనస్తత్వాన్ని' ఇస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఏ వసంత, పరీక్షల విభాగం అధిపతి డాక్టర్ వెంకటకృష్ణ, డాక్టర్ డి మల్లీశ్వరి, పుష్పలత, డాక్టర్ చైతన్య సుధ, డాక్టర్ దయానంద్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో... శ్రీరామనవమి నవరాత్రుల గాయత్రీ అనుస్థానం

### ఘనంగా గాయత్రీ యజ్ఞం,పూర్ణాహుతి

### ఘనంగా దేవకన్యలకు పాదపూజ, సన్మానం

దేవరకొండ మార్చి 28 (వార్త వేదిక సూర్య ):-



అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజ్ హరిద్వార్.... దక్షిణ భారత జోన్ ప్రతినిధి నరేంద్ర సింగ్ ఠాగూర్, సందీప్ భిషోయి ల నిర్దేశానుసారంగా కొండమల్లేపల్లి గాయత్రీ పరివార్ నిర్వాహకులు శ్రీరామనవమి నవరాత్రుల సందర్భంగ గాయత్రి అనుష్టానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రీ పరివార్ నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి, నూతనగంటిటి జగన్ లు మాట్లాడుతూ శ్రీరామనవమి నవరాత్రుల సందర్భంగా కొండమల్లేపల్లి గాయత్రీ ప్రజ్ఞాపిట్ లో గాయత్రి అనుష్టానం నిర్వహించడం జరిగింది అన్నారు. గాయత్రి అనుష్టానం అంటే గాయత్రీ మంత్రాన్ని నియమ నిబంధనలతో నిర్దిష్ట సంఖ్యలో జరిపే ఉన్నత శ్రేణి ఆధ్యాత్మిక సాధన అన్నారు.ఈ సాధన 9 రోజులపాటు త్రికాల సంధ్య వందనంతో సాధన చేస్తారని అన్నారు. రోజుకు 27 మాలల చొప్పున తొమ్మిది రోజులలో 24 వేల జపాలు ఈ అనుష్టానంలో చేయడం జరిగిందన్నారు.ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం త్రికాల సంధ్యా సమయంలో జపం చేయాలన్నారు. పవిత్రమైన, ప్రశాంతమైన స్థలంలో కూర్చుని జపం చేయాలన్నారు. ఈ అనుష్టాన సాధన వలన సాధకులలో ఏకాగ్రత పెరుగుతుందని,బుద్ధి వికాసం జరుగుతుందని, జ్ఞానోదయం కలుగుతుందని, ముఖంలో తేజస్సు పెరుగుతుందని,ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని అన్నారు. ఈ అనుష్టానసాధనను పరివార్ లేదా గురువుల మార్గదర్శకత్వంలో చేస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. శ్రీరామనవమి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అనుస్థానాన్ని దిగ్విజయంగా పూర్తిచేసిన 8 మంది సాధకులు ఘనంగా గాయత్రీ యజ్ఞాన్ని,పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 14 మంది దేవకన్యలకు పాదపూజ చేశారు.12 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు కాళ్లు కడిగి, పాదాలకు పసుపు, గంధం, కుంకుమ తో అలంకరించి శాలువతో సత్కరించి పూలతో దీపాలతో ఆశీర్వదించారు. మంచి పుస్తకాలను బహుమతిగా అందించారు.చిన్న పిల్లలు దేవతలతో సమానం అని వారిని కొలుచుకుంటే దేవతలను కొలిచినట్టేనని అన్నారు. ఈ దీక్షలో కొంత భాగం అయినా నిత్యజీవితంలో కొనసాగించాలన్నారు. మాతా గాయత్రీ దేవి, పూజ్య గురుదేవులు శ్రీ వేదమూర్తి తపోనిష్ట యుగ దృష్ట పరమ పూజ్య పండిత శ్రీరామశర్మ ఆచార్య, వందనీయ మాత భగవతీదేవి శర్మ ల ఆశీర్వాదం ప్రజలపై ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. మనుషులందరూ దేవతా స్వరూపులేనని తమలో ఉన్న చెడు స్వభావాన్ని వదిలేయాలన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల వాసుదేవ్,నూతన గంటి లక్ష్మీ జగదీశ్వర్, నేలంటి వెంకటేశ్వర్లు, మారం వెంకటేశ్వర్లు, దోమకొండ మంజుల, విడియాల నాగమణి, ఏరుకొండ రాము, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, గాజుల అజిత కుశాల్,నడ్డి శంకర్, విజయలక్ష్మి, సరస్వతి, లలిత,మలికంటి అంజి, కారుణ్య ప్రవీణ్, శ్వేతా శివరాం, సత్యనారాయణ, బొడ్డుపల్లి ధనలక్ష్మి, మల్లికా,సాయినాథ్, దీపిక, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామవత్ దామోదర్ గారిని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి

దేవరకొండ మార్చి 28 ( వార్త వేదిక సూర్య ):-



అంగడిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రామవత్ దామోదర్ ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడు ఎలుగురి వల్లపు రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వద్దిపట్ల సర్పంచ్ రాయన బోయిన శ్రీను, గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిలకమర్రి గ్రామ సర్పంచ్ దూదిపాల అశ్విని రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, గణపురం మాజీ సర్పంచ్ పావని పరమేష్ యాదవ్, బొడ్డుపల్లి మహేందర్, మద్దిమడుగు సుధీర్, రమావత్ శ్రీను,సభావత్ లోకేష్, చీలుముల అనిల్, ఎర్ర వంశి తదితరులు పాల్గొన్నారు



## "సీతారామచంద్ర స్వామి జాతర రథోత్సవ కార్యక్రమంలో" పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ మార్చ్ 28 (వార్త వేదిక సూర్య ):-



చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామంలో జరిగిన సీతారామచంద్రస్వామి జాతర రథోత్సవ కార్యక్రమంలో భక్తులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ , గ్రామ మాజీ సర్పంచ్ అంగురేకుల గోవర్ధన్ మాస భాస్కర్ గారు, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం , మాజీ జడ్పీటీసీ హరినాయక్ శేఖర్ గౌడ్ మద్దెల కృష్ణ , ఊరె లక్ష్మణ్ , ఖలీల్ దేవస్థానం కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు కార్యక్రమం



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం శ్రీ శ్రీ సీతారామ చంద్రస్వామి లక్ష్మణ హనుమంతులకు చక్రస్నానంతో శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను శ్రీ సీత రామ లక్ష్మణ హనుమంతుల విగ్రహాలను చక్రస్నానం చేయించి తిరిగి గర్భగుడి ప్రవేశం చేయడం తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీరామనవమి ఉత్సవం ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుర్రం వెంకటేశం పరకాల వెన్నెల రవి గౌడ్ తూర్పాటి నరసింహ గుజ్జులసురేందర్ రెడ్డి, సామిడి రాఘవరెడ్డి,బొడిగె బాలకృష్ణ మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్ కాసుల వెంకటేష్ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి నల్ల చంద్రశేఖర్, శ్రీ సీతారామచంద్ర స్వామి చక్రస్నాన కార్యక్రమాన్ని నిర్వహించిన వేద పండితులు శ్రీ పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు

## మురళి నగర్ లో కన్నుల పండుగగా స్వాములవారి కళ్యాణం

మహేశ్వరం మార్చి 28 వార్త వేదిక సూర్య



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మురళి నగర్ గ్రామంలో రాములవారి కళ్యాణం గ్రామ సర్పంచ్ నేహా భాస్కర్, ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించిన రాత్లవత్ రవి నాయక్, జరుపుల రవి నాయక్, కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి కల్యాణాన్ని, భక్తులు ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ప్రజలు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు, రాముల వారి కళ్యాణం వేద పండితుల మధ్య సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి సీతారాముల కళ్యాణం జరిపించారు, ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తులు తరించిపోయారు, ఈ శ్రీరామనవమి సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు సీతమ్మ శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకున్నారు,

ఈ కార్యక్రమంలో, సర్పంచ్ నేహా భాస్కర్, కళ్యాణం నిర్వహించిన వారు, అన్నదాత ప్రభు రాత్లవత్ రవి నాయక్, జరుపుల రవి నాయక్ కుటుంబ సభ్యులు, కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ కమిటీ చైర్మన్ , ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మునిసిపాలిటీ అభివృద్ధి చేస్తాం

### చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తాగునీటి సమస్యపై తక్షణ చర్యలు తీసుకుంటాము. చౌటుప్పల్ మార్చి 28 వార్తా వేదిక సూర్య

### చౌటుప్పల్ మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ రూ. 54.75 కోట్లు -- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

చౌటుప్పల్(వార్త వేదిక సూర్య )





వేసవి తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి అవసరమైతే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధుల మంజూరు మంజూరు చేయించి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి గానూ వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 54 కోట్ల 75 లక్షల బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, కౌన్సిల్ ఆమోదం చేశారు. సమావేశంలో తాగునీటి సమస్య పరిష్కారం: అమృత్ మిత్ర ప్రాజెక్ట్ కింద చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తద్వారా పట్టణంలో ఉన్న నీటి కొరతను తీర్చాలని కౌన్సిలర్లు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు.స్వచ్ఛ భారత్ నిధులు స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేటాయించిన బడ్జెట్‌ను ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి మరియు పట్టణ పారిశుద్ధ్య మెరుగుదలకు వినియోగించాలని తీర్మానించారు. వేసవి కార్యాచరణ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ అభివృద్ధికి కావలసిన అదనపు నిధులను మంజూరు చేయించుకుంటామని హామీ ఇచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వేసవి తాగునీటి ఇబ్బందులను అధిగమిస్తామని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీమతి వరలక్ష్మి బడ్జెట్ సంబంధించిన కాపీలను చదివి వినిపించడం జరిగింది. వీరితో పాటు ఏఈ నితీష్ కుమార్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.అభివృద్ధి పనుల కేటాయింపులపై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ బడ్జెట్ సమావేశాన్ని ముగించారు.

### ధర్మ రెడ్డిపెల్లి కాలువ వెడల్పు త్వరితగతిన పూర్తి చేసి గోకారం చెరువులో

# మూసి నీళ్లను నింపాలి







### నీళ్లు లేక ఎండిపోయిన పొలాల రైతులను ఆదుకోవాలి -సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య డిమాండ్ చేశారు

చౌటుప్పల్ మార్చి 28 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జెకేసారం గ్రామంలో శనివారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో ప్రజా సమస్యలలో భాగంగా గోకారం చెరువులో నీళ్లు లేకపోవడంతో బోర్లు, బావులలో నీటి జలాలు అడుగంటడంతో సుమారు 150 ఎకరాలు నాటు వేసిన వరి పంట ఎండిపోతుంది పోతున్న పొలాలను సిపిఎం బృందం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్పందించి ఎండిపోతున్న పొలాలను పరిశీలించి

రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ధర్మారెడ్డి పెల్లి కాలువ వెడల్పు పనులు నత్త నడకన నడవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతా ఉన్నారని సదర్ కాంట్రాక్టు పనులను వేగవంతం చేసి గోకరం చెరువును నీటితో నింపాలని అన్నారు అధికార యంత్రాంగం స్పందించకపోతే రైతంగంతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో ప్రజల నుంచి మంచి మద్దతు ఉందని పార్టీ ప్రజా ఉద్యమాలకు పార్టీ ప్రజా ఉద్యమాలకు 3000 రూపాయలు విరాళాలు అందించారని అన్నారు ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, సిపిఎం పార్టీ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు బోదాసు వెంకటేష్, నాయకులు సమిరెడ్డి సత్తి రెడ్డి, పల్లె సత్యం, బోదాసు నరేష్, రైతులు పల్లె అంజయ్య, పద్మ, నక్క భాస్కర్, పల్లె వంశీ తదితరులు పాల్గొన్నారు



## మహేశ్వరంలో ఈనెల 30న తై బజార్, మేకల సంత వేలం పాట

### పంచాయతీ సెక్రెటరీ సుజాత

మహేశ్వరం మార్చి 28 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ప్రతి శుక్రవారం నిర్వహించే తైబజార్, మేకల సంత 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, పాలక వర్గ సభ్యుల ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణలో ఈనెల 30 తేదీన సోమవారం ఉదయం 10.30 నిమిషాలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుంది, కావున ఇట్టి వేలం పాటలో పాల్గొనాలనుకున్నవారు వారు వేలం పాటదారులు ముందస్తుగా 5000/- గ్రామ పంచాయతీ ఖాతా నందు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనవలసిందిగా పంచాయతీ సెక్రెటరీ సుజాత, తెలిపారు,

## ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన : సర్పంచ్ సబిత యుగేందర్ రెడ్డి



మహేశ్వరం మార్చి 28 వార్త వేదిక సూర్య

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నూతనంగా మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లుకు గ్రామ సర్పంచ్ సబితా యుగేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో గుండవెల్లి అండాలుకు ఇందిరమ్మ కు ఇల్లు సాంక్షన్ కావడంతో ప్రొసీడింగ్ ఇచ్చి ముగ్గు పోయడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదైలన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తానని ఇల్లు లేని కుటుంబం ఏ ఒక్కరు ఉండదని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు, సామాన్యుడిని అభివృద్ధి చేయడమై నా లక్ష్యమని ఎ సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సర్పంచి సబిత యుగేందర్ రెడ్డి, తెలిపారు , ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబిత యుగేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, వార్డ్ మెంబర్స్, నరసింహ, కృష్ణ, ఎంగిరి శెట్టి, రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి, శ్రీనివాస్ గౌడ్, యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రీశైలం, రాఘవేందర్, శ్రీశైలం,కత్తుల వెంకటేష్, నాగేష్ గౌడ్, లక్ష్మణ్, గ్రామ పెద్దలు వెంకటయ్య, శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# నూతనంగా నిర్మించే ఇండ్లుకు గ్రామపంచాయతీ పరిమిషన్ తీసుకోవాలి





### గ్రామపంచాయతీ చూపిన కొలతల ప్రకారమే ఇల్లు నిర్మించుకోవాలి

### మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

### గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుజాత

మహేశ్వరం మార్చి 28 వార్త వేదిక సూర్య

మహేశ్వర మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొంది నూతనముగా గృహ నిర్మాణం చేపడుతున్న పెద్దమ్మ పవన్ కల్యాణ్, తండ్రి పెద్దమ్మ దశరత్ గృహ నిర్మాణ మార్కింగ్ కొలతల గురించి గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, పాలకవర్గంతో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుజాత, తో కలిసి స్థలాన్ని పరిశీలించి పాలక వర్గం చూపిన కొలతల ప్రకారమే ఇంటి నిర్మాణం చేయాలయాని నిర్ణయించినందున అట్టి కొలతలను రోడ్డుకు సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేపట్టవల్సిందిగా కొలతలను నిర్ణయించినారు, సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా నూతనంగా ఇల్లు నిర్మిస్తే పంచాయతీ చూపించిన కొలతల ప్రకారం అలాగే రోడ్డుకు సెట్టు బ్యాక్ వదిలి ఇట్టి నిర్మాణం చేపట్టాలని ఎవరైనా ఇల్లు నిర్మాణంలో గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా ఇల్లు నిర్మిస్తే వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోవడం తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు ,ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జొరల రమేశ్, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

# సంగారెడ్డి రాజీవ్ పార్క్‌లో స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





## పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య , మార్చి 28 :**

సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను శనివారం టీజేఐసీ చైర్మన్ నిర్మలా జగ్గా రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా టీజేఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... రాజీవ్ పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాభివృద్ధిలో భాగంగా సుమారు రూ. 20 లక్షల వ్యయంతో ఈ పూల్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడానికి ఇటువంటి సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో స్విమ్మింగ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తుందని పేర్కొన్నారు.

స్పోర్ట్ అథారిటీ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌ను పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంచుతూ నెలవారీ, మూడు నెలల, ఆరు నెలల కార్డుల రూపంలో రేట్లు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి వయస్సు వారికి అనుకూలంగా సమయాలను కూడా కేటాయించినట్లు వెల్లడించారు.వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, యువత పాల్గొనాలని అఖిలేష్ రెడ్డి కోరారు. స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగం సిబ్బంది, కౌన్సిలర్ లు శ్రీకాంత్ , రమేష్, ప్రజాప్రతినిధులు , క్రీడాభిమానులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి ...

**శాసనసభలో సిపిఐ నేత కూనంనేని**

**జర్నలిస్టుల జీవన పరిస్థితులు మెరుగు పరచాలి ...**

**వృత్తి భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి ...జీవిత భీమా సౌకర్యం కల్పించాలి**

**హెల్త్ కార్డులు ఇచ్చి వారి ఆరోగ్యాలను కాపాడాలి ..**

**సబ్సిడీ పద్ధతిలో లాప్ టాప్ ,కెమెరాలు , మొబైల్ ఫోన్ కొనుగులుకు చర్యలు చేపట్టాలి**

**కనీస వేతన చట్టం అమలు చేయాలి**

**ఎం ప్యానల్ లో ఉన్న చిన్న పత్రికలకు యాడ్స్ ఇచ్చి ఆదుకోవాలి ..**

**హైదరాబాద్, వార్త వేదిక సూర్య**

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని శాసనసభలో సిపిఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు .ప్రస్నోత్తరాల సమయంలో కూనంనేని జర్నలిస్టుల సమస్యలను సభ దృష్టికి ప్రత్యేకంగా తీసుకొచ్చారు .రాష్ట్రంలో జర్నలిస్టుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ..అసలు రాష్ట్రంలో ప్రింట్ అండ్ ఎలెక్ట్రినిక్ మీడియాలో ఎంతమంది జర్నలిస్టులు ఉన్నారు .వారి జీవన పరిస్థితులు ఏమిటి ..? కనీస వేతనాలు అమలు జరుగుతున్నాయా ..?లేదా అని ప్రశ్నించారు ..వృత్తి భద్రత లేదు అందుకు అవసరమైన ప్రత్యేక చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరారు ..

జర్నలిస్టుల హెల్త్ కార్డులు, రిటైరైన జర్నలిస్టులు కు పింఛన్లు ఇవ్వాలని అన్నారు . సబ్సిడీతో జర్నలిస్టులకు కెమెరా లను ,లాప్ టాప్ లను మొబైల్ ఫోన్లను ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు . జహార్ లాల్ నెహ్రూ హోసింగ్ సొసైటీకి సంబందించిన స్థలాల విషయాన్నీ పరిష్కరించాలని వారు తనను కలసి వారి సమస్యలు చెప్పారని ఇళ్లస్థలాల సమస్య పరిస్కారం కోసం అందుకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు . వేతనాలు లేక , ప్రభుత్వం ఆదుకోక వారు అన్యాయానికి గురవుతున్నారని కూనంనేని తెలిపారు . ఎం ప్యానల్ లో ఉన్న చిన్న పత్రికలకు యాడ్స్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు .. ఇంకా చాల సమస్యలు ఉన్న తాను ప్రసవించిన విషయాలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలని కోరారు ..సభలో సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లేనందున మంత్రి సీతక్క కూనంనేని చెప్పిన విషయాలని నోట్ చేసుకున్నానని సంబంధిత మంత్రికి తెలియజేస్తామని పేర్కొన్నారు ..



# ఇన్‌స్టా ప్రేమ విషాదాంతం..

**ఏలూరు :** సాంకేతికత పెరిగేకొద్దీ దగ్గరవుతున్న బంధాలు.. అదే సాంకేతికత పుణ్యమా అని అర్థాంతరంగా ముగిసిపోతున్న జీవితాలు. ఆధునిక ప్రపంచంలో సోషల్ మీడియా పరిచయాలు సృష్టిస్తున్న పెను విషాదాలకు ఈ ఘటనే నిలువుటద్దం. ఇన్‌స్టాగ్రామ్‌లో మొదలైన ఓ ప్రేమాయణం, రహస్య వివాహం చివరికి ఇద్దరి ప్రాణాలను బలిగొంది. కట్టుకున్న భర్త, కన్నబిడ్డలను కాదని ప్రియుడితో ఏడడుగులు నడిచిన ఓ వివాహిత.. పెద్దల అడ్డగింతలతో చివరికి ప్రియుడితో కలిసి బలవన్మరణానికి పాల్పడింది. ఏలూరు జిల్లాలో జరిగిన ఈ హృదయ విదారక ఘటన రెండు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం యర్రమల్ల గ్రామానికి చెందిన చిన మావుళ్లయ్య (25) స్థానికంగా చేపల ప్యాకింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి కొన్ని నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో శ్రీకాకుళం జిల్లా సింగుపురం గ్రామానికి చెందిన ఇర్రి రమ (34)తో పరిచయం ఏర్పడింది. అప్పటికే రమకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాధారణ పరిచయంతో మొదలైన వీరి స్నేహం, కొద్ది రోజులకే ప్రేమగా మారింది. ఒకరిని విడిచి మరొకరు ఉండలేనంతగా మానసికంగా దగ్గరయ్యారు.

**రహస్య వివాహం.. కుటుంబంలో రచ్చ**

తమ ప్రేమను పెద్దలు అంగీకరించరని భావించిన మావుళ్లయ్య, రమ ఇటీవల రహస్యంగా వివాహం చేసుకున్నారు. అనంతరం యర్రమల్ల గ్రామంలోనే కాపురం పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న రమ భర్త, ఆమె తల్లిదండ్రులు ఆగ్రహంతో యర్రమల్లకు చేరుకున్నారు. మావుళ్లయ్య కుటుంబాన్ని తీవ్రంగా నిలదీశారు. తమ కూతురి జీవితాన్ని నాశనం చేశావంటూ మావుళ్లయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రమను బలవంతంగా తమతో పాటు సింగుపురానికి తీసుకెళ్లారు. ఈ పరిణామంతో మావుళ్లయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. =శీఝఅఎవ

**ఆఖరి ఫోన్ కాల్.. ఆపై అఘాయిత్యం**

ఈ నెల 24న రాత్రి మావుళ్లయ్య తన అన్న కుమారుడికి ఫోన్ చేశాడు. "రమ తిరిగి వచ్చేసింది, ఇద్దరం నాచుగుంట కాలువ గట్టు దగ్గర ఉన్నాం, వెంటనే ఇక్కడికి రా" అని చెప్పి ఫోన్ పెట్టేశాడు. ఆందోళనతో అతని అన్న కుమారుడు వెంటనే నాచుగుంట కాలువ వద్దకు చేరుకునేసరికి అక్కడ మావుళ్లయ్య, రమ కనిపించలేదు. వారి చెప్పులు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులు మాత్రమే గట్టుపై పడి ఉన్నాయి. దీంతో వారు గోదావరి పశ్చిమ కాలువలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని అనుమానించి, వెంటనే చేబ్రోలు పోలీసులకు సమాచారం అందించారు.

**ఒక్కొక్కరిగా ఒడ్డుకు చేరిన మృతదేహాలు**

ఫిర్యాదు అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లతో కలిసి కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం ఉంగుటూరు సమీపంలో మావుళ్లయ్య మృతదేహం లభ్యమైంది. అయితే రమ ఆచూకీ లభించలేదు. ఆమె కూడా ఆత్మహత్య చేసుకుని ఉంటుందన్న బలమైన అనుమానంతో గురువారం ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. వారి గాలింపులో చేబ్రోలు వద్ద కాలువలో రమ మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ విషాద ఘటనతో యర్రమల్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కళ్లెదుటే పెరిగిన కొడుకు అర్థాంతరంగా తనువు చాలించడంతో మావుళ్లయ్య తల్లి గుండెలు పగిలేలా రోదిస్తుండటం స్థానికులను కంటతడి పెట్టించింది. మరోవైపు, ఏ పాపం తెలియని ఇద్దరు పసిపిల్లలు తల్లి ప్రేమకు శాశ్వతంగా దూరమయ్యారు. క్షణికావేశంలో తీసుకున్న ఓ అనాలోచిత నిర్ణయం, రెండు కుటుంబాల్లో పూడ్చలేని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టుల హక్కుల రక్షణకు ఉద్యమాలు..ఐజేయూ

**వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టం పునరుద్ధరణ, కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి**

**మీడియా స్వేచ్ఛపై గళమెత్తిన ఐజేయూ సభ్యులు**

**రెండు దశాబ్దాలుగా వేతన సవరణలేదని ఆవేదన**

**మీడియాపై నియంత్రణ పెరుగుతోందని ఆందోళన**

**స్వతంత్ర మీడియా బలోపేతానికి చట్టాలు కావాలని డిమాండ్**

**విజయవాడ, వార్త వేదిక సూర్య**

వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని పునరుద్ధరించడంతో పాటు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, మీడియా స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకు కొత్త చట్టాలు తీసుకురావాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులకు వేతన సవరణలు జరగకపోవడం వల్ల వారి పరిస్థితి అసంఘటిత రంగ కార్మికుల కంటే దారుణంగా మారిందన్నారు.

"దృఢమైన, స్వతంత్ర మీడియా లేకుండా ప్రజాస్వామ్యం సజావుగా నడవదు. కానీ ప్రస్తుతం మీడియాను నిర్లక్ష్యం చేయడంతో పాటు ప్రభుత్వ నియంత్రణ పెరుగుతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

పని గంటలు, నైట్ డ్యూటీ నిబంధనలు వంటి ప్రాథమిక అంశాలను యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ (సోషల్) మీడియా ప్రభావంతో సంప్రదాయ మీడియా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, పత్రికలు, టీవీ ఛానెల్లు వీక్షకుల కోసం పోటీ పడుతున్నాయని పేర్కొన్నారు.

న్యూఢిల్లీ లోని యూఎన్ఐ కార్యాలయాన్ని అధికార యంత్రాంగం స్వాధీనం చేసుకోవడం పెరుగుతున్న అసహనానికి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మరింత అధికారాలతో 'మీడియా కౌన్సిల్ ఆఫ్ ఇండియా'గా పునర్వ్యవస్థీకరించాలని ప్లీనరీ తీర్మానించిందని తెలిపారు.

ఐజేయూ ప్రధాన కార్యదర్శి బాల్విందర్ సింగ్ జమ్మూ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితి దిగజారుతోందని, వారిపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "దేశంలోనూ, విదేశాల్లోనూ జర్నలిస్టులు తమ విధులు నిర్వహించడంలో ప్రాణాపాయం ఎదుర్కొంటున్నారు. స్వేచ్ఛా భావ వ్యక్తీకరణపై అధికార యంత్రాంగం అసహనంగా వ్యవహరిస్తోంది" అని అన్నారు.

విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వై. సత్యనారాయణ (సుజనా చౌదరి) సోషల్ మీడియా నియంత్రణ లేకుండా పెరుగుతున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. "సోషల్ మీడియా క్రమంగా యాంటీ-సోషల్ మీడియాగా మారుతోంది. జర్నలిజం విలువల ఆధారంగా ఉండాలి. వార్తల నిజానిజాలను నిర్ధారించే విధానాలు అవసరం. నియంత్రణకు నేను అనుకూలం కాదు కానీ సరైన మార్గదర్శకాలు అవసరం" అని చెప్పారు.

సీనియర్ జర్నలిస్టు ఆర్.వి. రామారావు మాట్లాడుతూ యాజమాన్యాల ఆధిపత్యంలో మీడియా స్వతంత్రత దెబ్బతింటోందని, భయభ్రాంతులు లేకుండా అభిప్రాయాలు వ్యక్తం చేసే స్వతంత్ర మీడియాను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎల్. కృష్ణదేవరాయలు, ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్నీ) సందేశాన్ని సురేష్ కుమార్ చదివి వినిపించారు.

సభ ప్రారంభానికి ముందు ఐజేయూ నాయకులు మరణించిన సీనియర్ జర్నలిస్టులు అంబటి అంజనేయులు, కె. అమర్నాథ్, ప్రేమ్‌నాథ్ భార్గవ్, మణికొండ చలపతి రావులకు నివాళులు అర్పించారు. అనంతరం కె. శ్రీనివాస్ రెడ్డి ఐజేయూ జెండాను ఆవిష్కరించారు.

దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులకు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు నేతృత్వంలోని స్వాగత కమిటీ ఆతిథ్యం అందించింది. సాంస్కృతిక కార్యక్రమాలు సభకు ఆకర్షణగా నిలిచాయి. ఐపిటీఏ కళాకారులు దేశభక్తి గీతాలతో అలరించగా, మిమిక్రీ కళాకారుడు సిల్వెస్టర్ వినోదాన్ని పంచారు. నగరానికి చెందిన యువ కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పించారు.

# ఈ రెండు రంగాలకు అత్యంత ప్రాధాన్యం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, వార్త వేదిక సూర్య**

తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రెండు రంగాలకు కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా కోత విధించే ప్రసక్తే లేదని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చారు. గురువారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు.

ఆరోగ్యశ్రీ పథకం కింద బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు మూతపడుతున్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని సీఎం కొట్టిపారేశారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వం రూ. 627 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను మిగిల్చిందని, ఆ భారాన్ని మోస్తూనే పథకం పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని గుర్తుచేశారు.

2023 డిసెంబర్ 8 నుంచి ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వ ఆసుపత్రులకు రూ. 927 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు రూ. 1,480 కోట్లు కలిపి మొత్తం రూ. 2,408 కోట్లు చెల్లించామని వివరించారు. ప్రస్తుతం చెల్లించాల్సిన రూ. 727 కోట్ల బకాయిల్లో అత్యధికం గత ప్రభుత్వానివేనని తెలిపారు.

రాష్ట్రంలోని 35 మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రులకు రోగులు వెళ్లడం లేదని, అక్కడ వైద్యుల కొరత ఉందని సీఎం అంగీకరించారు. ఈ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ఆరోగ్యశ్రీ రోగులను అక్కడికి రిఫర్ చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. వాటి పాలనా పర్యవేక్షణకు గ్రూప్-1 స్థాయి అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అల్వాల్, ఎల్బీనగర్, సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీలుగా మారుస్తామని, రూ. 3,000 కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం నిర్మిస్తామని ప్రకటించారు.

సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, ఇప్పటివరకు రూ. 2,046 కోట్లు విడుదల చేశామని చెప్పారు. కులగణన సమాచారం ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అందించి భరోసా కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది: కేటీఆర్

**హైదరాబాద్, వార్త వేదిక సూర్య**



ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు.

ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు.

అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# మహనీయులు కలలు గన్న రాజ్యం దిశగా అడుగులు వేయాలి





(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 28 (వార్తా వేదిక సూర్య) : మహనీయులు కలలు గన్న సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలో సామాజిక న్యాయం, సమాన హక్కులు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని దళిత బహుజన ఐక్య వేదిక జిల్లా చైర్మన్ బట్టు రాంచంద్రయ్య నాగరం అంజయ్య, దొన కొండ రాములు అన్నారు. మహనీయుల ఉత్సవ సమితి, భువనగిరి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం భవనం లో భువనగిరి మండల, పట్టణ దళిత సర్పంచ్ లు ,కౌన్సిలర్ ల ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది బండారు రవివర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దొన కొండ రాములు నాగరం అంజయ్య ,బర్రె జహంగీర్ లు మాట్లాడుతూ మహనీయులు కలలు గన్న సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ ంలో సామాజిక న్యాయం, సమాన హక్కులు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. అలాగే,ఏప్రిల్ 5న డా"బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి సందర్భంగా నిర్వహించనున్న భీమ్ యాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే తొమ్మిది రోజుల సాంస్కృతిక కార్యక్రమాలను దిగ్విజయంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ భీమ్ యాత్ర ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటాలని తెలిపారు.

**సన్మానోత్సవ** :9వ వార్డు కౌన్సిలర్ బొంతల నరసింహ, 18 వ వార్డు కౌన్సిలర్ పాశం అమర్నాథ్, 19 వ వార్డు కౌన్సిలర్ బండారి స్వర్ణలత, 22వ వార్డ్ కౌన్సిలర్ జాలిగం విగ్నేష్,23వ వార్డ్ కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ సర్పంచులు తుక్కపురం గ్రామ సర్పంచ్ జనగాం పాండుఅనంతరం గ్రామ సర్పంచ్ పల్లెపాటి నాగ మణి రాజలింగం చీమల కొండర్ గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య బాలంపల్లి గ్రామ సర్పంచ్ కాశపాక సాయి కృష్ణ...ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇటుకల దేవేందర్ మాదిగ నాగరం శంకర్, కారుపాటి రాజు, కుతడి సురేష్,దుబ్బ రామకృష్ణ ,కనుకుంట్ల రమేష్ కోటి,ఎర్ర మహేష్ ,మంద శివ, సురుపంగా శివలింగం, కర్తల శ్రీనివాస్, అందే సాయి కృష్ణ,గాయపక వృద్వి, కరీం, కోట ఉపేందర్, నరికడప నర్సింగరావు, భారత్,బాణోత్ భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు వైద్య పరీక్షలు



మోత్కూరు, మార్చి 28 (వార్తా వేదిక సూర్య ): ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వల్ప జ్వరం, దగ్గు,జలుబుతో బాధపడుతున్న వారికి చికిత్స అందజేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థినీలు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ఉండాలని మందులు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు నవీన్ సింగ్,గాంధీ, మాధవి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని యాదమ్మ పాల్గొన్నారు.

# పాల బిల్లులు వెంటనే చెల్లించాలని ధర్నా




మోత్కూరు, మార్చి 28 (వార్తా వేదిక సూర్య ): పాల బిల్లులు వెంటనే చెల్లించాలని పాల రైతులు డిమాండ్ చేశారు.శనివారం ఈ మేరకు మోత్కూరు పాల ఉత్పత్తి కేంద్రం ప్రధాన గేటు ను మూసివేసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి పాల బిల్లులు పాల ఉత్పత్తి దారుల నిర్వాహకులు చెల్లించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిర్వాహకులు వెంటనే స్పందించి బిల్లులను చెల్లించాలన్నారు. లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# నేడు జరిగే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మోత్కూరు, మార్చి 28 (వార్తా వేదిక సూర్య)



ప్రపంచ దేశాలలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారతదేశం అవలంబిస్తున్న విధానాలపై ఈనెల 29న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని,ఈ కార్యక్రమాన్ని భాజపా నాయకులు కార్యకర్తలు దేశ ప్రజలు వీక్షించాలని భారతీ-య జనతా పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బయ్యని చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం వల్ల ప్రపంచ దేశాలలో పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతుంటే భారత్ లో వాటిపై సుంకాలు తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ తగ్గించడంపై దేశ ప్రజలు నరేంద్ర మోడీకి అండగా నిలవాలని కోరారు.

# యువత బంగారు జీవితాన్ని విద్య వైపు చూపాలి

▶▶ డాక్టర్ పనకంటి. భాస్కరరావు



రామన్నపేట మార్చి 28 (వార్త వేదిక సూర్య) యువత బంగారు జీవితాన్ని విద్య వైపు చూపాలి అని శ్రీ హిందూ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పనకంటి. భాస్కరరావు పేర్కొన్నారు.రామన్నపేట మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాల నందు యాంటీ డ్రగ్స్ పై రామన్నపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారంనిర్వహించిన సెమినార్లో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్య చాలా గొప్పదని ఈ ప్రపంచాన్ని కేవలం విద్య ద్వారా మాత్రమే సాధించవచ్చు అని యువత ప్రధానంగా నేడు పరిస్థితుల్లో విద్యకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని ధూమపానం మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు నేడు క్షణికావేశంలో యువత తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ కు అలవాటు పడి తమ యొక్క అమూల్యమైన జీవితాన్ని వారి తల్లిదండ్రుల యొక్క ఆశయాలకు విరుద్ధంగా ఎవరు కూడా వెళ్ళవద్దు అని చెప్పారు.విద్య ద్వారా ప్రపంచంలో దేనినైనా సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి ఎక్సైజ్ సీఐ ఆర్ బాలాజీ నాయక్ ఎస్సై బి శివకృష్ణ అండ్ ఎన్ శంకర్ అనిల్ కృష్ణ వెంకటేష్ సోని కళాశాల అధ్యాపకులు వెంకటరమణారెడ్డి లింగస్వామి కళ్యాణి వెన్నెల సునీల్, పాల్గొన్నారు.

# ఎంఏ మజీద్ కు ఘన సన్మానం




రామన్నపేట మార్చి 28 (వార్తా వేదిక సూర్య) రామన్నపేట పట్టణం లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎం ఎ మజీద్ ఘన విజయం సాధించారు, ఉపాధ్యక్షుడుగా బాలరాజు , జనరల్ సెక్రటరీ గా యాదాసు యాదయ్య ఎన్నికైనందున రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం షాలువాలతో సత్కరించి పూలదండలు వేసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ , ఉప సర్పంచ్ మోటె రమేష్ , మాజీ సర్పంచ్ గోదాసు పృథ్వీరాజ్, డీసీసీబీ డైరెక్టర్ జెల్ల వెంకటేశం, మాజీ ఎంపీటీసీలు సాలివేరు అశోక్, వనం చంద్రశేఖర్, వార్డు సభ్యులు అబ్దుల్ వాహిద్ మహమ్మద్ (అంజాద్), కొమ్ము శేఖర్, కొమ్ము రామస్వామి, సుదర్శన్, కందుల సాయి, గొరిగే శేఖర్, రామన్నపేట సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండీ నిజాముద్దీన్, సీనియర్ నాయకులు ఎండీ నాసర్, మైనారిటీ నాయకులు ఎండీ తాహిర్, గొలుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# పేరుకపోయిన చెత్త, కంప చెట్లను తొలగించిన కౌన్సిలర్





మోత్కూరు, మార్చి 28 (వార్తా వేదిక సూర్య ): మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు గాంధీనగర్ లో చాలారోజులుగా నుంచి పెద్ద ఎత్తున పేరుకుపోయిన చెత్తకుప్పలు, కంప చెట్లు స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యను అక్కడి ప్రజలు శనివారం ఆ వార్డు కౌన్సిలర్ మెంట రమణ నగేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కౌన్సిలర్ స్పందించి తన సొంత ఖర్చులతో డోజర్ ను పేరుకపోయిన చెత్తకుప్పలు,కంపచెట్లను పూర్తిగా తొలగించారు. గత కొద్దికాలం నుంచి దుర్వాసనతో అపరిశుభ్రత నెలకొన్న దుర్వాసనను దోమల సమస్యలను ఉపశమనం లభించింది. తమ సమస్యను సమాచారం అందించగానే వెంటనే స్పందించిన వార్డు కౌన్సిలర్ రమణ నగేష్ ను స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



మోత్కూరు, మార్చి 28 (వార్తా వేదిక సూర్య ): మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 10 వార్డు అన్నెపు వాడలో నీటి , డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆ వార్డు కౌన్సిలర్ నల్ల మధు కు శనివారం సమాచారం అందించగానే వెంటనే అక్కడికి చేరుకున్న మధు ఆ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి స్వాసత పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. తమ సమస్యలను వెంటనే స్పందించి పరిశీలించడమే కాకుండా అధికారులకు సూచించడం పట్ల స్థానికులు మధును అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తన వార్డులో ఏలాంటి సమస్య ఉన్న నేరుగా తనకు తెలియజేయాలని, ప్రజా సమస్యల కోసం నిరంతర కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మొరిగాల వెంకన్న, కూరెళ్ల రమేష్, మొరిగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రమాణాల మెరుగు పరిచేందుకు చర్యలు

▶▶ కలెక్టర్ అనురాగ్ జయంతి



మోత్కూరు, మార్చి 28 (వార్తా వేదిక సూర్య ): గురుకుల పాఠశాలలో ప్రమాణాల మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శనివారం మోత్కూరు పట్టణంలోని ఎస్సీ బాలుర పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.వంట గదులకు వెళ్లి వంటలను స్వయంగా పరిశీలించి విద్యార్థులకు లోటుపాట్లు లేకుండా నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాలలో కలియ తిరిగి పాఠశాల పరిసరాల ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో మౌళిక వసతులను పరిశీలించి విద్యార్థులను ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భం గా విద్యార్థులను ఏం చదువుతున్నారు భోజనం బాగుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం,శుద్ధమైన త్రాగునీరు వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, ఎంపీఓ జనార్ధన్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ గురుకుల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.స్వామి తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం నాయకులు పాలకూర్ల వెంకటేశం మృతి



వలిగొండ, మార్చి 28 (వార్తా వేదిక సూర్య) : వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు పాలకూర్ల వెంకటేశం అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. వారి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో వలిగొండ మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్ ,సింగల్ విండో చైర్మన్ పబ్బు శ్రీనివాస్, పల్సం భాను ప్రకాష్ , పల్సం రాజు, పబ్బు వెంకన్న, పబ్బు వెంకటరమణ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, పాలకూర్ల అంజయ్య, పాలకూర్ల శ్రీనివాస్, పాలకూర్ల మత్స్యగిరి, లింగస్వామి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నరసింహ మృతి సిపిఎంకు తీరని లోటు

గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్



రామన్నపేట, మార్చి 28(వార్తా వేదిక సూర్య ) రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సిపిఎం పార్టీ నాయకులు బై కానీ. నరసింహ మృతి పార్టీకి తీరని లోటని గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ పేర్కొన్నారు నరసింహ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి నరసింహ సిపిఎం పార్టీకి చేసిన సేవలను గుర్తుకు చేసినారు. అనంతరం నరసింహ కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సహకారంతో 37 వేల రూపాయల ఆర్థిక సహాయం నరసింహ కుటుంబ సభ్యులకు అందజేసినారు భవిష్యత్తులో కూడా నరసింహ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపినారు ఏది ఏమైనా ఒక మంచి సిపిఎం పార్టీ నాయకుని కోల్పోవడం చాలా బాధాకరమని పార్టీకి నిబద్ధతతో పనిచేసే మంచి మనిషి అని వారు ఎక్కడున్నా వారి ఆత్మ శాంతించాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి లింగయ్య మాజీ ఉపసర్పంచ్ దండిగ నాగరాజు కంకణాల శేఖర్ రెడ్డి గడ్డం యాదగిరి నాంపల్లి నరసింహ బెజ్జంకి శంకరాచారి మేకల లింగయ్య కల్లూరి శ్రీనివాస్ తోటకూరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాజ్ పూర్ గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన







(యాదాద్రి భువనగిరి బ్యూరో ), మార్చి 28 (వార్తా వేదిక సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం - యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థులు (ఆర్ ఎ డబ్ల్యూ పి 2025 - 26) రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎం. గోవర్ధన్ ( రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ) మాట్లాడుతూ ముందుగా తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరం అన్నారు. వ్యవసాయ విద్యలో భాగంగా విద్యార్థులకు 3 సంవత్సరాల చదువు తరువాత విద్యార్థులు అంత ఒక గ్రామాన్ని ఎన్నుకొని అక్కడ ఒక 6 నెలల పాటు రైతులతో ఉంటూ వారికి పంట పొలాల్లో టెక్నాలజీ పరంగా కానీ మరే ఇతర వ్యవసాయానికి సంబంధిన సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు ఉపయో గపడుతూ, విద్యార్థులకు తెలియని విషయాలు రైతుల దగ్గర నేర్చుకుని వారు చదువుకున్న చదువును రైతు సమస్యల పరిష్కారానికి ఉపయోగిస్తారని తెలిపారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన రైతు సందర్శన చాల బాగుందని వారు విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా రైతుల నుండి విద్యార్థుల పై ప్రశంసలను చూస్తుంటే వారిని గ్రామ రైతులు కుటుంబ సభ్యులుగా స్వీకరించడం చూసి వారికీ ఆనందం గా ఉందని తెలిపారు. ప్రస్తుత యువత సోషల్ మీడియాకి బానిసలూ కాకుండా వ్యవసాయ క్షేత్రంలోకిరావాలన్నారు. యువత రైతుగా మారితే వారు చదువుకున్న చదువుతో వ్యవసా య రంగంలో కొత్త మార్పులు తీసుకురా వొచ్చని ఇ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీని వాస్, డా. డి. శ్రీలత (యాదాద్రి భువనగిరి జిల్లాలో టి ఆర్ వి కె కు ప్రధాన శాస్త్రవేత్త), శ్రీనివాస్ మరియు మండల రైతులు కంచి మల్లయ్య, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాల రాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కేహైమద్, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, భువనగిరి మండల పరిధి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి సంపుటి : 1 సంచిక : 302 **వార్త వేదిక సూర్య** యాదాద్రి భువనగిరి ఆదివారం, మార్చి 29, 2026

## కూకట్‌పల్లిలో తేజ సజ్జ, మీనాక్షి చౌదరి సందడి

• వారాహి సిల్వర్ జ్యువెలరీ ఘన ప్రారంభోత్సవం



**హైదరాబాద్, మార్చి 28,(వార్తా వేదిక సూర్య):** తమ వ్యాపార ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా, ప్రముఖ వ్యాపారవేత్తలు మనీదీప్ యేచూరి, డా. స్పందన మద్దుల శనివారం కూకట్‌పల్లి ప్రాంతంలో వారాహి సిల్వర్ జ్యువెలరీని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై తేజ సజ్జ, మీనాక్షి చౌదరి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇప్పటికే ఐదు విజయవంతమైన స్టోర్లతో వారాహి సిల్క్ప్ ద్వారా బలమైన గుర్తింపును సంపాదించిన సంస్థ, ఇప్పుడు తమ తొలి ప్రత్యేక సిల్వర్ జ్యువెలరీ షోరూమ్‌తో ఈ విభాగంలోకి అడుగుపెడుతోంది. బంగారం వ్యాపార రంగంలో 15 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన మనీదీప్ యేచూరి, జ్యువెలరీ వ్యాపారంలో సంప్రదాయ వారసత్వం కలిగిన కుటుంబం నుంచి వచ్చి, ఈ రంగంలో ప్రముఖుడిగా నిలిచారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మాట్లాడుతూ.., అత్యుత్తమ నైపుణ్యం, ప్రత్యేక డిజైన్లు, సరసమైన ధరల సమ్మిళితంగా ప్రీమియం సిల్వర్ జ్యువెలరీకి ఒకే చోట అందించే లక్ష్యంతో ఈ బ్రాండ్‌ను ప్రారంభించామని తెలిపారు.

## లోక్ అదాలత్ ద్వారా 546 కేసులు పరిష్కారం

• కక్షిదారులకి కుదిరిన ఒప్పందం



**రామన్నపేట, మార్చి 28 (సూర్య వార్తా వేదిక):** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 546 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సత్తయ్య లు కలిసి కోర్టు హాల్ లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో సివిల్, క్రిమినల్, బ్యాంకు, ప్రీ లిటిగేషన్, ఇతర ప్రీ లిటిగేషన్, పిట్టి న కేసులు పరిష్కరించారు. బ్యాంక్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసుల ద్వారా 5,18,350/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు అధికారులు తెలిపారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సత్తయ్య లుమాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజి మార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలుపరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో క్యాంపస్ ఎకో బజార్



**రామన్నపేట మార్చి 28 (వార్తా వేదిక సూర్య ):** భారత ప్రభుత్వ అటవీ, పర్యావరణ , వాతావరణ మార్పుల శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ జాతీయ హరిత దళం సహకారంతో నిర్వహిస్తున్న పర్యావరణ విద్య కార్యక్రమంలో భాగంగా, శనివారం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఎకో బజార్ నిర్వహించారు. . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు., ఇలాంటి కార్యక్రమాలవల్ల విద్యార్థులు ఉపాధి పొందడానికి కూడా అవకాశం ఉంటుందని అన్నారు. క్యాంపస్ ఎకో బజార్ కన్వీనర్, , అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. చిన్న బాబు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించనటువంటి పదార్థాలను ఉపయోగించడం ద్వారా ప్రకృతి పరిరక్షణే కాకుండా మనుషులు కూడా ఆరోగ్యంగా జీవించగలరని అన్నారు. విద్యార్థులు స్వయంగా మట్టితో తయారుచేసిన బొమ్మలు, చిరుధాన్యాలతో, పండ్లు కూరగాయలతో చేసిన ఆహార పదార్థాలు, కాగితంతో తయారుచేసిన వివిధ కళాకృతులను ప్రదర్శించారు. అనంతరం ఇందులో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రధానాచార్యులు ప్రశంసాపత్రములను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, అధ్యాపకులు డాక్టర్ జి. సునీత, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సిహెచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ ఎం. రవీందర్ రావు, డాక్టర్ రాచమళ్ళ శ్రీను, టి.శ్రీనివాస్, ఆంజనేయులు, నరేష్, రాధికతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## 'పని ప్రదేశంలో మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యత'

▸▸ చట్టాలు ప్రజా ప్రయోజనార్థం ఉంటాయి వాటిని దుర్వినియోగం చేయరాదు

▸▸ జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ






**యాదాద్రి భువనగిరి, మార్చి 28 (వార్తా వేదిక సూర్య):** మహిళల రక్షణ కోసం చేసిన చట్టాలను సమగ్రంగా అమలు చేయడం, మహిళలందరికి పని ప్రదేశంలో సురక్షితమైన వాతావరణాన్ని కల్పిఒచడం బాధ్యతగా చూడాలని జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా సంక్షేమాధికారి నరసింహా రావు అన్నారు. పని ప్రదేశంలో మహిళలకు రక్షణ మరియు పోష్ చట్టం పై ఈరోజు ఆక్షన్ఎయిడ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని వెటర్నరీ మీటింగ్ హాల్ లో జరిగింది. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల స్థానిక ఇంటర్నల్ పిర్యాదుల కమిటీ సభ్యులు, జిల్లా, మండల సమాఖ్య సభ్యులకు ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి శిక్షణలు మహిళలతో పాటు గా పురుషులకు కూడా అవసరమని, సంఘ టిత రంగంతో పాటుగా అసంఘటిత రంగంలో కూడా అవగాహన కల్పించడం అవసరమని ఇంతటి గొప్ప కార్యక్రమాలు నిర్వహి స్తున్న ఆక్షన్ఎయిడ్ సంస్థను అ బినందిచారు. ఆక్షన్ఎయిడ్ ప్రతినిధి వందన పాల్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వందనపాల్ మాట్లాడు తూ విశాఖ మార్గదర్శకాలకు అనుగుణ ంగా 2013 లో పోష్ చట్టం వచ్చిందని. ఈ చట్టం ప్రకారం పని ప్రదేశంలో అంటే ఉద్యోగుల తో పాటు అన్ని రంగాల మహిళలందరికీ ఈ చట్టం వర్తిస్తుందని, గృహ కార్మికులు, నిర్మాణ రంగ కార్మి కులు, వీధి వ్యాపారులకు కూడా వర్తిస్తుందని అన్నా రు. ఈ చట్టంలో గోప్యత ఉంటుందని బాధిత మహిళలు మూడు నెలలోపు స్థానిక పిర్యాదుల కమిటీకి పిర్యాదు చేయవచ్చని అన్నారు. మహిళ లు, పిల్లలు, కార్మికులు ప్రజలందరి ప్రయోజ నార్ధమే ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయని అంతటి గొప్ప చట్టాలు మనకు ఉన్నాయని వాటిని సద్విని యోగం చేసుకో వాలే తప్ప దుర్వి నియోగం చేయరాదని అన్నారు. మహి ళలందరికి రక్షణ కోసం, అభివృద్ధి, సాధి, కారత కోసం అనేక చట్టాలు పాలసీలు ఉన్నాయని వీటన్ని ంటి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆక్షన్ఎయిడ్ ఆధ్వర్యంలో పోష్ చట్టం 2013 పై దేశవ్యాప్తంగా అవగాహన కా ర్యక్రమాలు నిర్వ హిస్తున్నాదని అందులో భా గంగ యాదాద్రి భువ నగిరి జిల్లాలో కూడా నిర్వహి సున్నామని అన్నా రు. పోష్ చట్టం నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని సంస్థ ల్లో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని ఇందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆక్షన్ ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురు పంగ శివ లింగం అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధి కల్ప నాధికారి సాహితీ, డిప్యూటీ డిఎం అండ్ ఎచ్ వో డాక్టర్ యశోద, వీణ, సత్యవతి, సిడిపివోలు శైలజ, స్వరాజ్యం, యామిని, సమీరా వైద్యాధి కారులు నితిష,నిరోష, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి యశోద, హర్ష, నిఖిత, జిల్లా వ్యవసాయ శాఖ ఏడి నీలిమ, జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖ నుండి రమ ణ స్థానిక పిర్యాదుల కమిటీ సభ్యులు లావణ్య, సుమలతలు ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల నుండి సూపర్వైజర్లు, సిబ్బం దితో పాటు సుమారు ఎనభై అయిదు మంది పాల్గొన్నారు.

## సదరం పెండింగ్ కేసులు లేకుండా చూడాలి

- సెర్ప్ సీఈఓ దివ్య వీడియో కాన్ఫరెన్స్





**(యాదాద్రి భువనగిరి బ్యూరో ), మార్చి 28 (వార్తా వేదిక సూర్య):** సదరం క్యాంపుల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ప్ సి ఈ ఓ దివ్య శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.. జిల్లాలో సదరం పెండింగ్ కేసులు లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే యు డి ఐ డి దరఖాస్తులపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లాలో సదరం సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ కేసులను త్వరితగతిన క్లియర్ చేయాలి. యు డి ఐ డి దరఖాస్తులు వచ్చిన వెంటనే సదరం లో నమోదు చేయాలన్నారు. కొత్త దరఖాస్తులపై సమయానికి వికలాంగత సర్టిఫికేట్లు జారీ చేయాలి. రెన్యువల్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి. ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కారం కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలి. యు డి ఐ డి కార్డులనులబ్ధిదారులకు పంపిణీ చేసి, సంబంధిత డేటాను నిరంతరం పర్యవేక్షించాలన్నారు .డిజిటైజేషన్, సరెండర్ పోగొట్టుకున్న కార్డుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. ఎన్ హెచ్ సి, పిడబ్ల్యుడి, స్లాల్ ఎస్ హెచ్ డి ఎస్ సభ్యులలో యూ డి ఐ డి కార్డులు లేనివారికి వెంటనే జారీ చేయాలి. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ నాగిరెడ్డి మాట్లాడుతూ, ఈ నెలకు సంబంధించిన సదరం స్లాట్లు ఇప్పటికే విడుదలయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు క్యాంపులకు సకాలంలో హాజరు కావడానికి వారికి ఫోన్ కాల్ ద్వారా ముందస్తుగా సమాచారమివ్వాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డా. కిరణ్ (ఆర్ ఎం ఓ, ప్రభుత్వ ఆసుపత్రి భువనగిరి), సుమన్ (ఏ పీ ఓ పెన్షన్) మరియు సదరం సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**మోత్కూరు, మార్చి 28 (వార్తా వేదిక సూర్య)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జ్వరం, దగ్గు, దంత వైద్య పరీక్షలు నిర్వహించి 350 మంది, విద్యార్థులకు అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి సత్యం, పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఎం స్వామి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 28 (వార్తా వేదిక సూర్య)** పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భక్తుల శ్రీరామ నినాదాలు మారుమోగాయి. రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బల్ల దు ర్వాసులు, ఉపాధ్యక్షులు సకినాల నాగయ్య, ప్రధాన కార్యదర్శి జోగు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి వనం ఉభయాకర్, కోశాధికారి అంబటి భానుచందర్, ధర్మకర్తను కొంక వీరేశం, విడం చక్రపాణి, గర్దాసు ఉప్పలయ్య, సామల కైలాసం, చిట్టి మల్ల లక్ష్మీనారాయణ, ఎరవ విగ్నేష్, ఆడపు ఎల్లమ్మ, గంజి చంద్రకళ, భక్తులు కటకం తుకారం, కటకం నరహరి, పొట్ట బత్తిని లక్ష్మయ్య ,విడం సుదర్శన్, పెద్ది సత్తయ్య, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సత్యనారాయణ స్వామి వ్రతంలో పూస బాలకిషన్



**రామన్నపేట మార్చి 28 (సూర్య వార్త వేదిక)** ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కేస వెంకటేశం స్వగృహం నందు శనివారం నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో జిల్లా నాయకులు పూస బాలకిషన్ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పేదల సొంతింటి కల నెరవేరిన్నందుకు ప్రజా ప్రభుత్వానికి , నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కి , జిల్లా నాయకులు పూస బాలకిషన్ కి వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు

## ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**మోత్కూరు, మార్చి 28 (వార్త వేదిక సూర్య ):** ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న లు అన్నారు. శనివారం స్థానిక స్పోర్ట్ క్లబ్ లో పోచం కిష్టమ్మ సత్తయ్య. దార్ల జ్ఞాపకార్థం పేరిట వారి కుమారుడు ఎన్.ఆర్.ఆ.పోచం నారాయణ ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో ఉచిత కుట్టు మిషన్ ఏర్పాటు చేసిన నారాయణను వారు అభినందించారు. ఈ కుట్టు మిషన్ శిక్షణను పూర్తిచేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గాన్ని ఎన్.ఆర్.ఐ. పోచం నారాయణ శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, వార్డు కౌన్సిలర్లు గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య కురిమిళ్ల ప్రమీల మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ్మ లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఓ సత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**